**రిపోర్టర్లు కావలెను**

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సాప్ ద్వారా పంపగలరు

RNI.No.TGTEL/25/A1964

# తొలి ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక

**రిపోర్టర్లు కావలెను**

పామాన్యుడికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా మాతవంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాలో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు | మండల | నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121

ప్రచురణ : తెలంగాణ | సంపుటి : 01 | సంచిక : 50 | ఎడిటర్ :పెనుగొండ సతీష్ | మంగళవారం 23 సెప్టెంబర్ 2025 | పేజీలు 8 | వెల 5.00

### వీధి వ్యాపారుల కోసం

# ప్రత్యేక వెండింగ్ జోన్స్

- వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం
- చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి సూచన



(ఆకాంక్ష న్యూస్)


హైదరాబాద్,సెప్టెంబర్ 22 : వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్‌ను ఏర్పాటు- చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు. మల్టీ స్టోరేజ్ బిల్డింగ్స్, ఫైర్ సేఫ్టీ అంశాలపై పలు సూచనలు చేశారు ముఖ్యమంత్రి. వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం, కొత్తగా పునరుద్ధరిస్తున్న చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు- అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ ఏరియా అభివృద్ధిపై సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రతిపాదనలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి అధికారులు తీసుకువచ్చారు. ఐదు ప్రధాన అంశాల ప్రాతిపదికన అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు- సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. కోర్ అర్బన్ రీజియన్‌లో వీధుల ఆధునీకరణ, సుందరీకరణ చేపట్టాలని మార్గనిర్దేశర చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. కోర్ అర్బన్

2 లో

### తెలంగాణ సాధనలో

# సింగరేణిది ప్రత్యేక పాత్ర

- బొగ్గు ఉత్పత్తిని ఆపి నాటి ప్రభుత్వంపై ఒత్తిడి
- బోనస్ ప్రకటన సందర్భంగా సిఎం వెల్లడి




(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 22 : తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికులు ప్రత్యేక పాత్ర పోషించారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సింగరేణి కార్మికుల భాగస్వామ్యాన్ని ప్రభుత్వం ఎప్పటికి గుర్తుంచు కుంటుందని అన్నారు. సింగరేణి కార్మికులకు గుడ్ న్యూస్ చెప్పింది ప్రభుత్వం. దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటించింది సర్కార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మూతపడు తుందన్న దశలో సింగరేణిని కాకా వెంకటస్వామి ఆదుకున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమం ఉ

2 లో



### మానవాళులకు ఆటంకంగా మారిన

# అమెరికా విధానాలు

### కేంద్రం రిమ్మకె నీరెత్తినట్లుగా ఉంది: పొన్నం

(ఆకాంక్ష న్యూస్)

సిద్దిపేట, సెప్టెంబర్ 22 : హుస్నాబాద్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో కుటు-ంబ సమేతంగా అమ్మవారిని మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ, సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమెరికాతో దౌత్య సంబంధాల్లో

2 లో

### నేడు మేడారం సందర్శనకు

# సిఎం రేవంత్‌రెడ్డి రాక

### - ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క -



(ఆకాంక్ష న్యూస్)

ములుగు, సెప్టెంబర్ 22 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం మేడారం సందర్శించనున్నారు. సిఎం పర్యటన నేపథ్యంలో పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క మేడారంలో అభివృద్ధి పనులను పరిశీలించారు. తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్,ఎస్పి షబరిష్ లతో కలిసి దర్శించు కున్నారు. మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమ్మక్క సారలమ్మ దేవాలయాన్ని సందర్శించనున్న నేపథ్యంలో పర్యాటక పనులను మంత్రి సీతక్క పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు, దిశా నిర్దేశర చేశారు. ఈ సమావేశంలో ఎ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ- చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ డిఒ వెంకటేష్, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఇఒ వీరస్వామి, ఎ పి ఓ వసంతరావు, సంబంధిత అధికారులు,

2 లో



# పేదల ఇళ్లపై బుల్డోజర్లు

- కాంగ్రెస్‌ను నమ్మనిందుకు నిండా మునిగారు
- బిఆర్ఎస్ అధ్యక్షుడు కెటిఆర్

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 22 : కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చివేస్తోందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. పేదలు కట్టుకున్న గూళ్లను కూల్చేస్తే వారు ఎక్కడికి పోతారని ప్రశ్నించారు. తాజా కూల్చివేతలపై ఆయన మండిపడ్డారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సెలవు రోజుల్లో కూల్చివేతలు వద్దని హైకోర్టు స్పష్టంగా చెప్పిందన్నారు. కానీ ఆదివారం సెలవురోజునే గాజుల రామారంలో పేదల ఇళ్లు కూల్చారని విమర్శించారు. కాంగ్రెస్‌కు ఓటు-వేస్తే.. బుల్డోజర్ రాజ్యానికి లైసెన్స్ ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. హైడ్రా బుల్డోజర్ పేదల ఇళ్లపైకే వెళ్తుందని.. పెద్దల ఇళ్లకు వెళ్లదన్నారు. భారత రాష్ట్ర సమితి కార్యకర్త సర్దార్ ఇంటిని ప్రభుత్వం కూల్చివేసింది. ఆయనకు మళ్లీ ఇల్లు నిర్మించి

2 లో

### దమ్ముంటే బిల్డర్లు...నాయకులు

# ఆక్రమణలు కూల్చండి

- పేదల ఇల్లను కూల్చి వారిని రోడ్డున పడేస్తారా
- ఇందిరమమ రాజ్యం అంటూ పేదల గూడును కూలుస్తారా
- పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారు జాగ్రత్త
- గాజుల రామారంలో పర్యటించి బాధితులను పరామర్శించిన ఈటెల





(ఆకాంక్ష న్యూస్)

మేడ్చల్,సెప్టెంబర్ 22: హైడ్రా అధికారులకు దమ్ముంటే ప్రభుత్వ స్థలంలో బిల్డర్లు, నాయకుల ఆక్రమణలు తొలగించాలని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. హైడ్రా అధికారులు పేదల ఇల్లు కూలగొట్టి వారి జీవితాలతో చెలగాటమాడవద్దని హితవు పలికారు. కూడు, గూడు, గుడ్డ ఇవ్వాలని రాజ్యాంగం చెప్పిందని.. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం పేదల జోలికి

2 లో

### కెటిఆర్‌తో

# ట్రిపుల్‌ఆర్ బాధితుల భేటీ

- స్థానిక ఎన్నికలు బహిష్కరించాలని పిలుపు





(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,సెప్టెంబర్ 22 : ట్రిపుల్ ఆర్ కారణంగా అన్యాయం జరిగితే నిలదీయాలని, స్థానిక ఎన్నికలను బహిష్కరించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ సూచించారు. నల్గొండ, సూర్యాపేట జిల్లాకు చెందిన ఆర్‌ఆర్‌ఆర్ బాధితులంతా ఐకమత్యంగా ఉండాలని కేటీఆర్ సూచించారు. నల్గొండ, సూర్యాపేట జిల్లాల ట్రిపుల్ ఆర్ బాధితులు సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీ సమస్య పరిష్కరించకపోతే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరించాలని సూచించారు. స్థానిక

2 లో

### సింగరేణి కార్మికులకు

# దసరా బోనాంజా

- 34శాతం బోనస్ ప్రకటించిన ప్రభుత్వం
- ఒక్కో కార్మికుడికి రూ.1,95,610 చెల్లింపు




(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 22 : దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. ముందుగానే బోనస్ ప్రకటించింది. లాభాల్లో 34 శాతం కార్మికులకు పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఒక్కో కార్మికుడికి బోనస్‌గా రూ. 1,95,610

2 లో

# సింగరేణి ఓ ఉద్యోగాల గని

## మీడియా సమావేశంలో భట్టి

హైదరాబాద్, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 22 : సింగరేణి సంస్థ బొగ్గు గని మాత్రమే కాదని, అది ఒక ఉద్యోగ గని అని డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క తెలిపారు. సింగరేణి సంస్థ రాష్ట్రప్రభుత్వానికి ఆత్మవంటిదని అన్నారు. సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణి సంస్థను జాగ్రత్తగా నడుపుతున్న కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సింగరేణి యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. సింగరేణి సంస్థలో అన్ని రకాల ఉద్యోగులు కలిసి 71 వేల మంది ఉన్నారని, రాష్ట్రప్రభుత్వం, సింగరేణి సంస్థ కలిసి గొప్ప నిర్ణయం తీసుకున్నాయని అన్నారు. సింగరేణి లాభాల్లో కొంత మొత్తాన్ని ఉద్యోగులకు పంపిణీ చేయాలని నిర్ణయించామని, గత పదేళ్లుగా సింగరేణి సంస్థ కొత్త బ్లాక్ లకు వేలంలో పాల్గొనలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి లాభాల్లో 34 శాతాన్ని కార్మికులకు పంచాలని నిర్ణయం తీసుకున్నామన్నారు.

## నళినికి అండగా ఉంటాం

### - సిఎం రేవంత్ ఆదేశాలతో కలెక్టర్ పరామర్శ



హైదరాబాద్, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 22 : మాజీ డీఎస్పీ నళిని తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ట్లు సోషల్ మీడియా ద్వారా వెల్లడించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావును నళిని ఇంటికి పంపించారు. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ డీఎస్పీని యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కలిశారు. నళినిని కలెక్టర్ కలిసి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సాయం కావాలన్నా..ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్టు– కలెక్టర్ ఆమెకు వివరించారు. సర్వీసు ఇష్యూలు ఏం ఉన్నా నిబంధనల మేరకు త్వరలోనే పరిష్కరిస్తామన్న సీఎం సందేశాన్ని నళినికి తెలియజేశారు కలెక్టర్ హనుమంతరావు. సోషల్ మీడియా పోస్టులో నళిని ఇలా రాసుకొచ్చారు.. ఒక అధికారిణిగా, ఉద్యమకారిణిగా, రాజకీయవేత్తగా, ఆయుర్వేద ఆరోగ్య సేవిక గా, ఆధ్యాత్మిక వేత్తగా సాగిన నా జీవితం ముగియబోతోంది. నాఆరోగ్య పరిస్థితి నెల రోజులుగా సీరియస్ గా ఉంది. ప్రస్తుతం క్రిటికల్ పొజిషన్ లో ఉన్నాను. మూడురోజుల నుండి నిద్ర లేదు. రాత్రంతా మహా మృత్యుంజయ మంత్రాన్ని జపిస్తూ గడుపుతున్నాను. ఎనిమిది ఏండ్ల క్రితం సోకిన విలక్షణ కీళ్ల జబ్బు గత రెండు నెలలుగా –టైపాయిడ్ , డెంగ్యూ, చికెన్ గున్యా వైరస్ల వల్ల తీవ్ర స్థాయికి చేరింది. కనకణం పేలిపోతున్నట్లు–, ఏ కీలుకా కీలు విరిచేసినట్లు– నొప్పి. తట్టుకోలేక పోతున్నాను అంటూ తన బాధను వెల్లడించింది.

## వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్

మొదటి పేజీ తరువాయి

రీజియన్ పరిధిలోని పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు– చేయాలని సూచించారు ముఖ్యమంత్రి. విద్యుత్ సబ్ స్టేషన్ల అప్ గ్రేడేషన్‌తో పాటు–, విచ్చలవిడిగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్లను స్ట్రీమ్ లైన్ చేసి రీ–లొకేట్ చేయాలని దిశానిర్దేశర చేశారు సీఎం. మంచినీటి, మురుగునీటి వ్యవస్థపై నిర్వహణ వేర్వేరుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతుల విషయంలో వివిధ విభాగాల మధ్య సమన్వయం ఉండేలా చూసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## 26న రేవంత్ చేతుల మీదుగా బతుకమ్మ కుంట ప్రారంభం: రంగనాథ్

హైదరాబాద్, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 22 : హైదరాబాద్ అంబర్ పేటలోని బతుకమ్మ కుంటను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెప్పారు. సెప్టెంబర్ 26న బతుకమ్మ కుంటను ప్రారంభిస్తారని తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకే చెరువును పునరుద్ధరిస్తున్నామని చెప్పిన ఆయన.. ఎక్కడా కోర్టులను దిక్కరించడం లేదని చెప్పారు. చెరువుల పునరుద్ధరణలో భాగంగా బతుకమ్మ కుంటను రూ.7.40 కోట్లతో హైడ్రా అభివృద్ధి చేసింది. 5 ఎకరాల 12 గుంటల్లో ఉన్న బతుకమ్మ కుంట చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు– చేసింది. 1962–63 లెక్కల ప్రకారం ఇక్కడ 14 ఎకరాల 6 గుంటల్లో బతుకమ్మ కుంట ఉండగా, అప్పట్లో బఫర్ జోన్ తో కలిపి 16 ఎకరాల13 గుంటలు ఉండేది. క్రమంగా ఆక్రమణలకు గురికాగా, తాజాగా హైడ్రా నిర్వహించిన సర్వే ప్రకారం 5 ఎకరాల 15 గుంటలు ఉన్నట్లు– గుర్తించి ఈ స్థలంలో చెరువుని అభివృద్ధి చేసింది. ఈ ఏడాది బతుకమ్మ పండుగ ఉత్సవాలు ఇక్కడే నిర్వహిస్తామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అందుకు అనుగుణంగా హైడ్రా పనులు చేసింది. ఒకప్పటి బతుకమ్మ కుంటతో ప్రస్తుతం పోలిస్తే పూర్తిగా రూపురేఖలు మారాయి.

## బస్ ఢీకొనడంతో గాయపడ్డ బైకర్

### - వెంటనే ఆస్పత్రికి తరలించిన మంత్రి సీతక్క

ములుగు,సెప్టెంబర్ 22 : బైకును బస్సు ఢీకొట్టడంతో బైకు పైన ప్రయాణిస్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఏటూరు నాగారం వెళ్తున్న బస్‌ని చిన్నబోయిన పల్లి నుంచి వస్తున్న బైకర్ ప్రమాదానికి గురయ్యారు. అయితే తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ సన్నిధికి మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెళ్లనున్నారు. దీంతో ఆ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క అనంతరం మంగపేట మండల పర్యటనకు వెళ్తున్న క్రమంలో గాయాలతో ఉన్న వ్యక్తిని చూశారు. వెంటనే దగ్గరుండి అతడిని హాస్పటల్‌కు పంపించి మానవత్వం చాటుకున్నారు. మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ– చైర్మన్ రేగ కల్యాణితో పాటు– కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## కెటిఆర్‌తో ట్రిపుఆర్ బాధితుల భేటీ

మొదటి పేజీ తరువాయి

ఎన్నికలు బహిష్కరించడం వల్ల మీ సమస్య దిల్లీకి వెళ్తుంది. అసెంబ్లీలో మాకు మైక్ ఇవ్వట్లేదు. మైక్ ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం భయపడుతోంది. కత్తి వాళ్ల చేతిలో పెట్టారు.. మమ్మల్ని యుద్ధం చేయమంటున్నారు. కాంగ్రెస్ నేతల భూముల్లో రోడ్డు వెళ్లకుండా అలైన్‌మెంట్ మార్చడం కొత్తేంకాదు. గతంలో ఔటర్ రింగ్ రోడ్డు వేసినప్పుడు కూడా అష్ట వంకర్లు తిప్పారు. గతంలో ఓఆర్‌ఆర్‌కు భూసేకరణ సమయంలో భూమికి బదులు భూమి ఇచ్చారు. ట్రిపుల్ ఆర్ వల్ల భూమి కోల్పోతున్న రైతులకు భూమి కావాలంటే పోరాటం చేయొచ్చు. అలైన్‌మెంట్ శాస్త్రీయంగా ఉండాలని ఉద్యమం చేద్దాం అని కేటీఆర్ అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు జగదీశ్‌రెడ్డి, కర్నె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దమ్ముంటే బిల్డర్లు...నాయకులు ఆక్రమణలు కూల్చండి

మొదటి పేజీ తరువాయి

రావడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న డబుల్ బెడ్ రూం ఏమోకానీ.. 40 ఏళ్లుగా ఇక్కడే బతుకుతున్న పేదల ఇళ్లు కూల్చారని ధ్వజమెత్తారు.గాజుల రామారంలో బ్రోకర్లు ఉంటే అరెస్ట్ చేయండి.. డబ్బులు రికవరీ చేయండి... కానీ పేదల జీవితాలతో ఆడుకోవద్దని కోరారు. పేదల మీద కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతాపం చూపొద్దని హితవు పలికారు. సోమవారం ఈటెల కూలిన ఇళ్లను పరిశీలించి బాధితులను పరామర్శించారు. బస్తీలన్నీ కలియ తిరిగి బాధితులతో మాట్లాడి ధైర్య చెప్పారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే బాధితులకు కరెంటు– , నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల జోలికెళ్లడమేనా అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్నా రూ.2500, డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదు కానీ పేదల గూడును మాత్రం చెదరగొడుతున్నారని మండిపడ్డారు. పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరి మీదనో కోపంతోని పేదల ఇళ్లను కూల్చవద్దని హితవు పలికారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే కూలగొట్టిన వారికి ఇళ్లు కట్టించి ఇవ్వాలని ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారంలోని ఐదు బస్తీల్లో ఉన్న పేదల ఇళ్లను హైడ్రా కూలగొట్టింది. 300 ఎకరాల ప్రభుత్వ భూమిలో తాతలు, తండ్రులు, ఇప్పుడు పిల్లలు ఉంటు–న్నారని చెప్పుకొచ్చారు. గుట్టలు, పుట్టలు ఉండి మనిషి ఉండే దిక్కులేనప్పుడు రూ. 5 వేలకు ఎకరం ఉన్న దగ్గరి నుంచి వీరు ఇక్కడ ఉంటు–న్నారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా కంకర మిషన్ ఫ్యాక్టరీల్లో పనిచేయడానికి వడ్డెరలు వచ్చారని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పుకొచ్చారు. కంకర మిషన్ ఫ్యాక్టరీల్లో పనిచేసి కాళ్లు, చేతులు పొగొట్టు–కొని మరీ పేదలు ఇక్కడ బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 60గజాల గుడిసెల్లో ఉండే వారి మీదనా హైడ్రా ప్రతాపమని హెచ్చరించారు. దేశం ఇంకో దేశం మీద దాడి చేసినట్లుగా.. దొంగ దెబ్బ తీసినట్లు.. పదుల సంఖ్యలో జేసీబీలు పెట్టి ఆదివారం వచ్చి పేదల ఇళ్లను కూలగొట్టారని ఫైర్ అయ్యారు. ఇళ్లను కూలగొట్టడంతో నిన్న రాత్రి అంతా ఆ పిల్లలతో వర్షంలోనే తడుస్తూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు– స్తంభాలు కూలగొట్టి, కరెంటు లేకుండా, తాగడానికి నీళ్లు లేకుండా చేశారని మండిపడ్డారు. ఇక్కడి పేదల దీనాస్థితి చూసైనా కాంగ్రెస్ ప్రభుత్వం కనికరించాలని హితవు పలికారు. బ్రోకర్లను ఉరి తీయండి, అరెస్ట్ చేయండి.. కానీ 40ఏళ్ల నుంచి ఇక్కడ ఉంటున్న పేదల ఇళ్లను కూలగొట్టి ఆడ బిడ్డలకు బతుకమ్మ సంబరాలులేకుండా చేసి వారి కన్నీటిని చూశారని ధ్వజ మెత్తారు.రూ. 15 వేల కోట్ల స్థలాలు కాపాడామని హైడ్రా అధికారులు అంటు–న్నారని.. కానీ ఇక్కడ ఉంది 300గుడిసెలు, పేదల ఇళ్లని చెప్పుకొచ్చారు. పేదల ఇళ్లని కూలగొట్టి రూ.15 వేల కోట్ల స్థలాలు కాపాడామని సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోవడానికి సిగ్గుఉందాఅని ఫైర్ అయ్యారు. ఇప్పటికైనా బస్తీ వాళ్లతో ప్రభుత్వం మాట్లాడాలని సూచించారు. నరసింహ బస్తీ, బాలయ్య బస్తీ, గాలిపోచమ్మ బస్తీలో ఉన్నవారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పిల్లల పుస్తకాలు, ఇంట్లో సామాన్లను సైతం తొక్కించడంతో కన్నీరు మున్నీరవుతున్నాహైడ్రా అధికారులు కనీసం కనికరించడం లేదని మండిపడ్డారు. నిజాంలు, రాజులు కూడా ఇంత మూర్ఖంగా హైడ్రా అధికారుల మాదిరిగా ప్రవర్తించలేదని ఫైర్ అయ్యారు ఎంపీ ఈటల రాజేందర్.శంకర్ హిల్స్ లాంటి ప్రాంతాల్లో వంద కోట్ల ఎకరాల ఉన్న భూములను కబ్జా చేస్తే హైడ్రా అధికారులు ఎందుకు పట్టించుకోరని ప్రశ్నల వర్షం కురిపించారు. నోరు లేని వారిని, దిక్కు లేని వారిని, పేదరికంలో మగ్గుతున్న వారికి కన్నీళ్లు పెట్టిస్తే హైడ్రా అధికారులకు మంచి జరుగదని హితవు పలికారు. గాజుల రామారంలోని పేదలు పరాయి వారు కాదని... పాకిస్థాన్, బంగ్లాదేశ్ వాళ్లా..?.. భారతమాత బిడ్డలు కాదా..? అని నిలదీశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా పేదల ఇళ్లను కూలగొట్టడం ఆపాలని ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు.

## తెలంగాణ సాధనలో సింగరేణిది ప్రత్యేక పాత్ర

మొదటి పేజీ తరువాయి

దృతంగా సాగుతున్న సమయంలో బొగ్గు ఉత్పత్తి మొత్తని స్తంభింపచేసి అప్పటి ప్రభుత్వాల మీద ఒత్తిడి తెచ్చినట్లు గుర్తు చేశారు. దేశంలో వెలుగులు విరాజిల్లుతున్నాయంటే.. సింగరేణి కార్మికులు ఉత్పత్తి చేసిన బొగ్గు కారణమని అన్నారు సీఎం రేవంత్. నిరంతరం కష్టపడి రాష్ట్ర ఆదాయంలో, దేశ ఆదాయంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులను సంస్థకు వచ్చిన లాభాల్లో భాగస్వామ్యం చేస్తోందని అన్నారు. ఒకప్పుడు సింగరేణి సంస్థ నష్టాల్లో కూరుకుపోయి మూతపడే దశలో ఉన్నప్పుడు కాకా వెంకటస్వామి కేంద్రంతో మాట్లాడి సంస్థను ఆదుకున్నారని అన్నారు. అప్పటి నుంచి వెనక్కి తిరిగి చూడకుండా లాభాల్లో నడుస్తుందని అన్నారు సీఎం రేవంత్.ఇప్పుడు సంస్థకు వచ్చిన లాభాల్లో కార్మికులకు వాటా ఇస్తూనే.. కార్మికుల భవిష్యత్తు కోసం చర్యలు చేపట్టామని అన్నారు. కార్మికులకు పండగ బోనస్ తో పాటు– భవిష్యత్ పెట్టు–బడుల కోసం కూడా నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కూడా పండగ బోనస్ ఇస్తున్నామని తెలిపారు సీఎం రేవంత్. సింగరేణి సంస్థ కార్పొరేట్ సంస్థలతో పోటీ పడి ఎదగాలని ఆకాంక్షించారు సీఎం రేవంత్.

## సింగరేణి కార్మికులు దసరా బొనాంజా

మొదటి పేజీ తరువాయి

ఇవ్వనున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో పలువురు మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ మేరకు వెల్లడించారు. కాంట్రాక్ట్ కార్మికులకూ బోనస్ చెల్లిస్తామని భట్టి తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ ఇవ్వడం దేశ చరిత్రలోనే తొలిసారని చెప్పారు. సింగరేణి సంస్థలోని 41వేల మంది శాశ్వత ఉద్యోగులకు మొత్తంగా రూ.819 కోట్లు– బోనస్‌గా పంపిణీ చేస్తాం. 30వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకూ రూ.5,500 చొప్పున అందజేస్తాం. కోల్ ఇండియా నుంచి వచ్చే బోనస్‌ను దీపావళికి పంపిణీ చేస్తాం. భవిష్యత్‌లోనూ సింగరేణి కార్మికులకు అండగా ఉంటాం. జీఎస్టీ మార్పుల వల్ల రాష్ట్రాలు ఆదాయం కోల్పోతున్నాయి. కోల్పోతున్న ఆదాయాన్ని కేంద్రం భర్తీ చేయాలి. ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని రాష్ట్రాలపై భారం వేయడం సరికాదు. వచ్చే ఐదేళ్లపాటు– కేంద్రం వయబులిటీ గ్యాప్ ఫండ్ ఇవ్వాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

## పేదల ఇళ్లపై బుల్డోజర్లు

మొదటి పేజీ తరువాయి

ఇచ్చే బాధ్యత నాది. నిన్న మోదీ హెచ్1 బీ వీసా గురించి మాట్లాడతారని ఆశించాం. దాని గురించి మాట్లాడకుండా జీఎస్టీ పండగ అని చెప్పారు. నిన్నటి వరకు రక్తం తాగి.. ఇప్పుడు పండగ చేసుకో అంటు–న్నారు. జీఎస్టీ పేరు మీద 8 ఏళ్ల పాటు– ప్రజల నుంచి ఎంతో భారం వేశారు. మోదీ గతంలో చెప్పినట్లు– ప్రజలందరికీ రూ.15 లక్షలు ఇస్తే పండగ చేసుకుంటామని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## నేడు మేడారం సందర్శనకు సిఎం రేవంత్‌రెడ్డి రాక

మొదటి పేజీ తరువాయి

తదితరులు పాల్గొన్నారు. సిఎం రేవంత్ పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు భారీ ఏర్పాట్లు– చేస్తున్నారు. మేడారం మహాజాతరకు సంబంధించిన పనులకు శంకుస్థాపన, గద్దెల మార్పుపై ఫైనల్ డిజైన్ విడుదల వంటి కీలక కార్యక్రమాలు ఈ సందర్శనలో భాగంగా ఉన్నాయి. మంత్రి సీతక్క ఈ సందర్భంగా పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఎం పర్యటనలో ఎలాంటి లోటు–పాట్లు– లేకుండా చూడాలని, ప్రతి విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పర్యటన సజావుగా సాగేలా భద్రత, రవాణా, ఇతర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.సీఎం రేవంత్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా మేడారం చేరుకోనున్నారు. ఆయన తొలుత సమ్మక్క–సారలమ్మ తల్లులను దర్శించుకుని, ఆ తర్వాత మేడారం మహాజాతరకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అదే సమయంలో, గద్దెల మార్పుకు సంబంధించిన ఫైనల్ డిజైన్‌ను కూడా విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమం మేడారం జాతరకు కొత్త ఒరవడిని అందించనుంది. మేడారం జాతర తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుంది. సీఎం పర్యటన ఈ ప్రాంతంలో అభివృద్ధి, సాంస్కృతిక వారసత్వ సంరక్షణకు ఊతమిస్తుందని స్థానికులు ఆశిస్తున్నారు. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమాలు రాష్ట్రంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటకాన్ని మరింత ప్రోత్సహించే అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో అధికారులు, స్థానిక నాయకులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్శన రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా మేడారం జాతర భక్తులకు కీలకంగా మారనుంది.

## మానవాళులకు ఆటంకంగా మారిన అమెరికా విధానాలు

మొదటి పేజీ తరువాయి

కేంద్ర ప్రభుత్వం విఫలమైంది అని ఆరోపించారు. ప్రస్తుత పరిస్థితుల్లో అమెరికా దేశానికి సంబంధించిన నియమ నిబంధనలు మనవాళ్లు చదువుకోవడానికి ఉద్యోగాలు చేయడానికి ఆటంకంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇక, మన దేశానికి సంబంధించి 100 మంది సీఈఓలు ఇతర దేశాల్లో ఉన్నారు అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వారి తెలివి తేటలను మన దేశంలో పెట్టాలని కోరుతున్నాను.. ఇక్కడి ప్రభుత్వాలు రెడ్ కార్పెట్ వేసి కంపెనీలకు స్వాగతం పలుకుతున్నాయి. ఇక, విదేశాల్లో ఉన్న తెలంగాణ వారంతా తెలంగాణలో పెట్టు–బడులు పెట్టాలి అని కోరారు. గ్రామీణ ప్రాంతాలను పారిశ్రామికంగా సాంకేతికంగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని పొన్నం ప్రభాకర్ చెప్పారు.




# రామగుండం కార్పొరేషన్ పరిధిలో బిజెపి ఆధ్వర్యంలో నమో మారథాన్

గోదావరిఖని (ఆకాంక్ష) : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ సూచన మేరకు జరుగుతున్న సేవా పక్వాడ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు రామగుండం కార్పొరేషన్ పరిధిలో నమో మారథాన్ యువభారత్ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి గోదావరిఖని ప్రధాన చౌరస్తా వరకు ఈ మారథాన్‌ను సేవా అభియాన్ అసెంబ్లీ కన్వీనర్ కొండపర్తి సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల మహేష్, సేవా అభియాన్ అసెంబ్లీ కన్వీనర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి యువత సేవా భావంతో ముందుకు సాగి సమాజంలో చైతన్యాన్ని నింపాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థి యువతే ప్రధాన స్ఫూర్తిగా నిలవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం రామగుండం కార్పొరేషన్ పరిధిలో విద్యార్థి యువత ఉత్సాహంగా పాల్గొన్న ఈ మారథాన్ ప్రాంతీయ ప్రజల్లో చైతన్యం నింపింది. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గుండెబోయిన భూమయ్య, ఉరుగొండ అపర్ణ, అయిత పవన్, కోడూరి రమేష్, దళిత మోర్చా నాయకులు మచ్చ విశ్వాస్, తడబోయిన నరసయ్య, చెన్నూరి రమేష్, అందే రాజ్ కుమార్, మెరుగు శ్రీనివాస్, బుంగ మహేష్, శివరామకృష్ణ, ఈర్ల శంకర్, కొత్త వద్ల ఆకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్...

మెదక్ జిల్లా(ఆకాంక్ష) : మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో కొలువుదీరిన పుణ్యక్షేత్రంలో నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ సోమవారం అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. భక్తుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వేద పండితులు అమ్మవారు వివిధ రూపాలలో దర్శనమిస్తారని తెలిపారు. పాపన్నపేట సమీప ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో వచ్చారు. వేద పండితులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే రోహిత్ ను ఘనంగా స్వాగతం పలికారు. ఎగువ కురుస్తున్న వర్షాల మధ్య ఎమ్మెల్యే గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తుల ఆరాధనకు అంతరాయం రాకుండా చర్యలు తీసుకున్నారు. పోలీస్ సిబ్బంది, ఎండోమెంట్ అధికారులు సంఘటనా స్థలంలో భద్రత కల్పిస్తూ ఎలాంటి ఆవాచనీయ ఘటనలు జరగకుండా పర్యవేక్షించారు. ఈ పుణ్యక్షేత్ర వేడుకలో ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, నర్సింలు సెట్ మరియు స్థానిక నాయకులు కూడా పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి

గోదావరిఖని (ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ జన్మదిన వేడుకలు మంగళవారం రామగుండం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించనున్నట్లు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి, రామగుండం కార్పొరేషన్ మాజీ ఫ్లోర్ లీడర్ నారాయణదాసు మారుతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అంతర్గాం మండల కేంద్రంలో కేక్ కటింగ్‌తో పాటు పలు సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. అలాగే రామగుండం తబిత ఆశ్రమం, ఎన్టీపీసీ సాయి సేవా సమితి, ఈశ్వర కృష ఆశ్రమాల్లో అన్నదానం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేయనున్నారు. రామగుండం 8వ కాలనీలో ప్రత్యేక కేక్ కటింగ్ కార్యక్రమం కూడా జరగనుంది. ఈ సందర్భంగా కోరుకంటి చందర్ జన్మదిన వేడుకలను విజయవంతం చేయడానికి రామగుండం నియోజకవర్గంలోని మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అన్ని వర్గాల పార్టీ నాయకులు సమిష్టిగా పాల్గొని వేడుకలను ఉజ్వలంగా నిలబెట్టాలని నారాయణదాసు మారుతి పిలుపునిచ్చారు.

# సింగరేణి కార్మికులను నమ్మించి మోసం చేస్తోంది

**- గత ఏడాది పక్కన పెట్టిన సింగరేణి డబ్బులను దేనికి ఖర్చు చేశారా లెక్కలు చెప్పాలి**

**- నేటి నుండి టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసనలు చేపడుతాం**

**- బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**




గోదావరిఖని (ఆకాంక్ష): సింగ రేణి కార్మికుల శ్రమను దోచుకుని, లాభాల పంపిణీలో మోసం చేస్తోందని మాజీ మంత్రి వర్యులు కొప్పుల ఈశ్వర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. సోమ వారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో టిబిజికెఎస్ (తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం) ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థ 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో రూ.6,394 కోట్ల లాభాలు సాధించినప్పటికీ, అందులో నుండి రూ.4,034 కోట్లు పక్కన పెట్టి, మిగిలిన రూ.2,360 కోట్లలో కేవలం 34 శాతం మాత్రమే కార్మికులకు వాటాగా ప్రకటించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. ఇది కార్మికుల పట్ల ద్రోహమని, మోసమని కొప్పుల ఈశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సంవత్సరం కూడా ఇలాగే 2023%-%24 ఆర్థిక సంవత్సరంలో రూ.4,701 కోట్ల లాభాలు వచ్చాయి. అయితే, అప్పట్లో కూడా అభివృద్ధి పేరుతో రూ.2,289 కోట్లు పక్కన పెట్టి, మిగిలిన రూ.2,412 కోట్లలో 33 శాతం అంటే కేవలం రూ.796 కోట్లు మాత్రమే కార్మికులకు పంచారని గుర్తు చేశారు. రెండేళ్లుగా క్రమం తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులను మోసం చేస్తోందని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎప్పుడూ అభివృద్ధి పేరిట నిధులను పక్కన పెట్టిన సందర్భం లేదు. కార్మికుల కష్టార్జితాన్ని అణగదొక్కకుండా వారికి సమగ్ర లాభాలను అందించాం. కానీ ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం కుట్రపూరితంగా కార్మికుల వాటాను తస్కరిస్తోంది" అని కొప్పుల ఈశ్వర్ స్పష్టం చేశారు. కార్మిక సంఘాల పేరుతో గుర్తింపు పొందిన ప్రాథమిక సంఘాలు కాంగ్రెస్ పార్టీ తొత్తులుగా మారి కార్మికుల హక్కులను అమ్ముకుంటున్నాయని ఆయన ఆరోపించారు. ఈ అన్యాయంపై టిబిజికెఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోరాటాలు చేపట్టబోతున్నామని టిబిజికెఎస్ నాయకులు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, నూనె కొమరయ్య, పర్లపల్లి రవి, జాహిద్ పాషా, చెల్పూరి సతీష్, పోలాడి శ్రీనివాసరావు, పొగాకు రమేష్, బొడ్డు రమేష్, దూట శేషగిరి, కోండ్ర అంజయ్య, పుప్పాల రవీందర్, జనగామ మల్లేష్, గోపి, మీస రాజు, నూతి రాజ్ కుమార్, మార్క వెంకటస్వామి, భాస్కర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున టిబిజికెఎస్ శ్రేణులు హాజరై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాలను తీవ్రంగా ఖండించారు.

# తిమ్మాపూర్‌లో బతుకమ్మపై రాజకీయ కుట్రలు

**- రామలీలా పేరుతో రూ.1.15 కోట్లు వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణ...**

**- మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్...**



తిమ్మాపూర్(ఆకాంక్ష) : తుకమ్మ పండుగను రాజకీయ వనాళ్ల కోసం ఉపయోగి స్తున్నారని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తీవ్రంగా వ్యతిరేకమయ్యారు. సోమవారం తిమ్మాపూర్‌లోని బీఆర్ఎస్ రాష్ట్ర నేత కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి గెస్ట్ హౌస్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అధికార పార్టీ నాయకులు రామలీలా కార్యక్రమాల పేరుతో పెద్ద మొత్తంలో నిధులు వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రసమయి బాలకిషన్ ఆరోపించినట్లయితే, మానకొండూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే, ఆయన అనుచరులు రామలీలా కార్యక్రమాల కోసం రూ.1.15 కోట్ల వసూళ్లను చేసారు. ఈ నిధులను సాంస్కృతిక కార్యక్రమాల కోసం ఉపయోగించకుండా, వ్యక్తిగత ప్రయోజనాలకు దుర్వినియోగం చేస్తారని ఆయన విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే బతుకమ్మ పండుగను తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచే పండుగగా గుర్తిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని నిర్లక్ష్యం చేస్తోందని, సామాన్య మహిళలు యూరియా కోసం లైన్లలో నిలబడుతున్నారని, ప్రజలు పండుగ జరుపుకోవడానికి కూడా భయపడే స్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. రసమయి బాలకిషన్ ముఖ్యమంత్రి గతంలో బతుకమ్మను గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చేర్చేలా నిర్వహిస్తారని తెలిపారు. అయితే, అవసరమైన ఏర్పాట్లు లేకుండా, చంద్రబాబు ఆదేశాలతో పండుగను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, లింగాల లక్ష్మణ్, మహిపాల్ రెడ్డి, నాయిని వెంకటరెడ్డి, పాశం అశోక్ రెడ్డి, మాతంగి లక్ష్మణ్, వేల్పుల మల్లయ్య, నగునూరి బాబు, మాతంగి అంజయ్య, కవంపల్లి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి కలెక్టరేట్‌లో ఏసీబీ కార్యాలయం ఏర్పాటు చేయాలని విన్నపం...

పెద్దపల్లి(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో అవినీతి నిరోధక శాఖ (ఎ.సి.బి.) కార్యాలయం ఏర్పాటు చేయాలంటూ ప్రజలు కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ప్రస్తుతం జిల్లాలో ఎ.సి.బి. కార్యాలయం లేకపోవడం వల్ల, అవినీతి ఫిర్యాదుల కోసం ప్రజలు కరీంనగర్‌కు వెళ్ళవలసి వస్తోంది. దీంతో సాధారణ ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జిల్లా కేంద్రంలోనే ఎ.సి.బి. కార్యాలయం ఏర్పాటైతే సౌకర్యంగా ఉంటుందని విన్నపంలో పేర్కొన్నారు. అలాగే ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఎ.సి.బి. ఫోన్ నెంబర్లతో కూడిన బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రజలు అవినీతి ఫిర్యాదులు సులభంగా చేయగలిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోనే ఎ.సి.బి. కార్యాలయం ఏర్పాటు చేయాలని ప్రజలు జిల్లా కలెక్టర్‌ను అభ్యర్థించారు.






# కాన్పూర్‌లో సహజీవనం చేసిన యువతి హత్య

**- మృతదేహాన్ని బ్యాగులో కుక్కి నదిలో పడేసిన ప్రియుడు..**

ఉత్తరప్రదేశ్(ఆకాంక్ష) : ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్‌లో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. సహజీవనం చేస్తున్న యువతిని ప్రియుడు క్రూరంగా హత్య చేసి మృతదేహాన్ని బ్యాగులో కుక్కి యమునా నదిలో పడేసిన విషయం ఆలస్యంగా బయటపడింది. ఆ యువతి మిస్సింగ్ కేసును దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడిని, అతడికి సహకరించిన స్నేహితుడిని అదుపులోకి తీసుకున్నారు. 20 ఏళ్ల ఆకాంక్ష కాన్పూర్‌లోని ఓ రెస్టారెంట్‌లో తన సోదరితో కలిసి పనిచేసేది. కొంతకాలం సోదరితో నివసించిన ఆమె, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయమైన సూరజ్ కుమార్ ఉత్తమ్ (వృత్తి ఎలక్ట్రీషియన్)తో ప్రేమలో పడి హనుమంత్ విహార్ ప్రాంతంలో అద్దె ఇంటిలో సహజీవనం ప్రారంభించింది. అయితే ఇటీవల ఆకాంక్ష మరో వ్యక్తితో మాట్లాడటాన్ని గమనించిన సూరజ్ అనుమానంతో ఆమెపై కక్ష పెంచుకున్నాడు. జూలై 21న జరిగిన ఘర్షణలో సూరజ్ ఆకాంక్ష తలను గోడకు బాదడంతో పాటు గొంతునొక్కి చంపేశాడు. అనంతరం నేరాన్ని దాచి పెట్టేందుకు స్నేహితుడు ఆశిష్ కుమార్ సహాయంతో మృతదేహాన్ని బ్యాగులో కుక్కాడు. బైక్‌పై బాండా ప్రాంతానికి తరలించే క్రమంలో మృతదేహం ఉన్న బ్యాగుతో సూరజ్ సెల్ఫీ కూడా తీసుకున్నాడు. అనంతరం ఆ బ్యాగును యమునా నదిలో పడేశారు. ఆగస్ట్ 8న కుమార్తె కనిపించక పోవడంతో ఆకాంక్ష తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. మొదట కిడ్నాప్ కేసుగా నమోదు చేసిన పోలీసులు మొబైల్ డేటా, సీసీటీవీ ఫుటేజ్‌ల ఆధారంగా దర్యాప్తు జరిపారు. చివరకు సెప్టెంబర్ 18న నిందితుడు సూరజ్ కుమార్ ఉత్తమ్, అతడికి సహకరించిన ఆశిష్ కుమార్‌లను అరెస్ట్ చేశారు. నిందితులిద్దరినీ రిమాండ్‌కు తరలించామని, కేసుపై మరింత దర్యాప్తు కొనసాగుతోందని పోలీస్ అధికారులు వెల్లడించారు.





# దుర్గామాత ఆలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్జీ-1 జీఎం

గోదావరిఖని (ఆకాంక్ష) : శరన్నవరాత్రుల పర్వదినాలు పవిత్రంగా ప్రారంభమయ్యాయి. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పవర్ హౌస్ లోని శ్రీ శ్రీ దుర్గామాత ఆలయంలో సోమవారం ఆర్జీ%-%1 జిఎం డి.లలిత్ కుమార్ సతీసమేతంగా హాజరై అమ్మవారిని దర్శించుకొని మొదటి రోజు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ ప్రధాన అర్చకులు సంప్రదాయ పద్ధతిలో ఘంటానాదాలతో, మంత్రోచ్చారణల మధ్య దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవి ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడింది. మొదటి రోజు శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా అలంకరించిన అమ్మవారిని దర్శించుకునేందుకు స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా జిఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ, శరన్నవరాత్రులు ఆధ్యాత్మికత, శక్తి సాధనకు ప్రతీకలని, ఈ పండుగ ప్రతి ఒక్కరికి శ్రేయోభిలాషలు, సానుకూలత తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో అన్నదమ్ముల విషాదం...

## - ఆస్తికోసం తమ్ముడు చేతిలో అన్న హత్య

ములుగు(ఆకాంక్ష) : వెంకటాపురం మండలం చిరుతపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి ఘోర సంఘటన చోటు చేసుకుంది. ఆస్తి వివాదం కారణంగా తమ్ముడు తన సొంత అన్నను కరుణ లేకుండా హతమార్చాడు. ఈ సంఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. చిరుతపల్లి గ్రామానికి చెందిన మాధవరావు (35) మరియు అతని తమ్ముడు సాంబశివరావు మధ్య కొంతకాలంగా భూసంబంధిత వివాదాలు కొనసాగుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ వివాదం ఆదివారం సాయంత్రం ముదిరి ఘర్షణకు దారితీసింది. మాటా మాటా పెరిగి ఇద్దరి మధ్య తలపడి తగాదా తీవ్రమైంది. కోపంతో రగిలిపోయిన సాంబశివరావు ఇంట్లో ఉన్న గడ్డపారను పట్టుకొని మాధవరావు తలపై దారుణంగా కొట్టాడు. రక్తపాతం జరిగిన సంఘటనా స్థలంలోనే మాధవరావు కుప్పకూలి మృతిచెందాడు. ఈ దారుణ సంఘటనతో అక్కడి ప్రజలు షాక్‌కు గురయ్యారు. రక్తపు మడుగులో అన్న మృతదేహం పడి ఉండటాన్ని చూసి గ్రామస్తులు భయాందోళనలకు గురయ్యారు. వెంటనే సమాచారం అందుకున్న వెంకటాపురం పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని మృతదేహ పరీక్ష కోసం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నేరం చేసిన తమ్ముడు సాంబశివరావు ఎలాంటి తప్పించుకునే ప్రయత్నం చేయకుండా, మానసిక ఆవేశంతో పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తాను అన్నను హత్య చేశానని ఒప్పుకుని లొంగిపోయాడు. అతడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఒకే తల్లిదండ్రుల సంతానం అయిన ఇద్దరు అన్నదమ్ములు ఆస్తి కోసం రక్తసిక్తం కావడం గ్రామంలో కలకలం రేపింది. "ఇంత దారుణం చేస్తాడని ఊహించలేదు" అని గ్రామస్తులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఆస్తి కోసం అన్నదమ్ములు శత్రువులుగా మారడాన్ని స్థానికులు తీవ్రంగా ఖండించారు. ఈ సంఘటనతో చిరుతపల్లి గ్రామం నిండా శోకసంద్రం అలుముకుంది. పోలీసులు మృతుడి కుటుంబసభ్యుల వాంగ్మూలాలు సేకరిస్తూ, పూర్తి వివరాలను తెలుసుకుంటున్నారు.

# బోనకల్ బీసీ గురుకుల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి

## - ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్





ఖమ్మం (ఆకాంక్ష) : బోనకల్ బీసీ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ, ప్రభుత్వం నిర్ణయించిన మెనూను పాటించకుండా "నేను పెట్టిందే తినాలి" అనే ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ ప్రిన్సిపాల్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో డి ఆర్ ఓకి వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడిన మడుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా, పాఠశాలలో మెనూ సక్రమంగా అమలవుతున్నదని చూపించి, వాస్తవానికి మాత్రం విద్యార్థులపై అణచివేత విధానం కొనసాగుతున్నదని విమర్శించారు. ఇటీవల ఏఐఎస్ఎఫ్ ప్రతినిధి బృందం గురుకుల పాఠశాలను సందర్శించగా, ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి తోపాటు సిబ్బంది విద్యార్థి నాయకులపై కూడా దురుసుగా ప్రవర్తించారని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడం ఆందోళనకరమని వ్యాఖ్యానించారు. జిల్లా కలెక్టర్ తక్షణం స్పందించి బోనకల్ బీసీ గురుకుల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేసి, గురుకుల పాఠశాలల్లోని పరిస్థితులను పై అధికారులు వ్యక్తిగతంగా తనిఖీ చేయాలని లక్ష్మణ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నాగుల్ మీరా, మధు, శివ, వంశీ, సురేష్, జిల్లా నాయకులు నరేందర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి గ్రామాల్లో స్వచ్ఛతా హెల్త్ ర్యాలీ

## - కాళింది గ్రామస్తులకు స్వచ్ఛతా సందేశం



పెద్దపల్లి(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని పెద్దపల్లి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులు కాళింది సోమవారం అన్నారు. పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట, హన్మంతునిపేట గ్రామాల్లో స్వచ్ఛతా హెల్త్ సేవ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఎక్కడా ప్లాస్టిక్ కనిపించకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రతి గ్రామస్థుడు స్వచ్ఛతపై శ్రద్ధ చూపాల్సినందును కాళింది సూచించారు. అదనంగా, ఉపాధి హామీ పనులు పూర్తి చేసే విధంగా, బిల్లుల కోసం ఈకేవైసీ (%వ-ఖ్జ%) సమస్యలు ఎదుర్కొంటున్న వారందరి ఈకేవైసీ ప్రక్రియను వెంటనే పూర్తి చేయమని సంబంధిత అధికారులు, సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శులు చాతరాజు, తిరుపతి, గ్రామపాలన అధికారి కే. అంజలి తదితరులు పాల్గొని గ్రామస్తులకు స్వచ్ఛతా అవగాహన కల్పించారు.

# ఓదెలలో అసంపూర్ణ మురికి కాల్వ నిర్మాణం

## - గ్రామస్తులు రోగాల బారిన పడుతున్న పట్టించుకోని అధికారులు...



ఓదెల(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలోని రోడ్డు వెడల్పు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ప్రారంభించిన మురికి కాలువ నిర్మాణం ఇప్పటికీ అసంపూర్ణంగా ఉండటం స్థానిక ప్రజల సమస్యగా మారిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఊరు చివర నుండి ప్రారంభమైన మురికి కాలువను రైల్వే గేట్ వరకు నిర్మించడం ప్రారంభించారు. అయితే, రైల్వే స్టేషన్ రోడ్డు మధ్యలోని మంద కుమారస్వామి ఇంటి ముందు పని నిలిచి పోవడంతో కాలువ పూర్తిగా నిర్మించబడలేదు. స్థానికులు ఈ అసంపూర్ణ నిర్మాణం కారణంగా వారి ఇళ్లకు కూలిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురికి నీరు నిలిచిపోవడం వల్ల దుర్వాసన ఏర్పడుతుండటమే కాక, వర్షకాలంలో విష దోమలు ఉత్పన్నమై డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలకు కారణం అయ్యే ప్రమాదం ఉందని పసిడ్ల స్వామి, మంద ఆశాలు తెలిపారు. గ్రామస్తులు, పరిస్థితిని గమనించిన తరువాత, గ్రామ కార్యదర్శి మరియు గ్రామ ప్రత్యేక అధికారిని మురికి కాలువను తక్షణమే పూర్తి చేసి, దుర్వాసన మరియు ఆరోగ్య ప్రమాదాల నుంచి రక్షించాలని కోరుతున్నారు. ప్రతిరోజు వనరులు, రోడ్డు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నప్పటికీ, అసంపూర్ణ మురికి కాలువ వంటి సమస్యలు స్థానిక ఆరోగ్య, సౌకర్యాలపై తీవ్ర ప్రతికూలత చూపుతున్నాయి. అధికారులు తక్షణమే పరిశీలన చేసి, సమస్య పరిష్కారానికి దృష్టి పెట్టాలని స్థానికులు పేర్కొంటున్నారు.

# గత సంవత్సరం పాలాభిషేకాలు చేయించుకున్న ఎమ్మెల్యేలకు ఈ సంవత్సరం తద్దినాలు పెట్టాలా...!

## - అభివృద్ధి నిధుల కోసం 30 వెల కాంట్రాక్ట్ కార్మికులను తాకట్టు పెట్టిన ఎమ్మెల్యేలు
## - సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసింది
## - ఎస్‌సికెఎస్ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వేల్పుల కుమారస్వామి



గోదావరిఖని (ఆకాంక్ష) : సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం ఎన్‌సిఎఎస్ రాష్ట్ర ప్రభుత్వంపై ఎన్‌సికెఎస్ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వేల్పుల కుమారస్వామి ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 30వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను మోసం చేసి, కేవలం 500 రూపాయల పెంపు మాత్రమే ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వేతనాల పెంపు, ఇతర సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని పేర్కొన్నారు. సోమవారం ప్రకటించిన లాభాల వాటా ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులకు సరైన హక్కులు ఇవ్వకపోవడం, వేతనాల పెంపు విషయంలో నిర్లక్ష్యం చూపడం, ప్రభుత్వ హామీలను మర్చిపోవడం తీవ్ర అసహనానికి కారణమని పేర్కొన్నారు. ఈ నెల 12న ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, మాజీ మంత్రి, కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు, స్థానిక నేతలు కూడా స్పందించలేదని కాంట్రాక్ట్ కార్మికులు ఆరోపించారు. సింగరేణి యాజమాన్యం 6,395 కోట్ల రూపాయల లాభాలు పొందినప్పటికీ, కాంట్రాక్ట్ కార్మికులకు సముచిత లాభాల వాటా ఇవ్వడం లేదని కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ లేకుండా ఒక్క రూపాయి కూడా లాభం సాధించలేం. అందుకే వారికి సరైన వేతనం, లాభాల వాటా ఇవ్వకపోవడం అన్యాయం" అని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులపై అధికార పార్టీ ఎమ్మెల్యేలు, స్థానిక నేతలు తమ వ్యక్తిగత లాభాల కోసం ప్రభావం చూపారని విమర్శించారు. గత సంవత్సరం పాలాభిషేకాల కార్యక్రమాలను నిర్వహించిన ఎమ్మెల్యేలు ఈ సంవత్సరం తద్దినాలు పెట్టె పరిస్థితి వస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలను స్పందించి, లాభాల వాటాను పునః సమీక్షించి కాంట్రాక్ట్ కార్మికులకు సముచిత లాభాలను ఇవ్వాలని, వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు.. లేకపోతే, గత ప్రభుత్వానికి ఎమ్మెల్యేలకు పడిన గతే ఈ సర్కారు కూడా అనుభవిస్తుందని హెచ్చరించారు.

# తప్పుడు లాభాల సంఖ్యలను ప్రకటించి కార్మికులను మోసం చేసిన ప్రభుత్వం

## - సిఐటియు సింగరేణి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి



గోదావరిఖని(ఆకాంక్ష) : సింగరేణి యాజమాన్యం వాస్తవ లాభాలను ప్రాకాశంలోకి తీసుకురావకుండా తప్పుడు లాభాల సంఖ్యలను ప్రకటించి కార్మికులను మోసం చేసినట్లు సిఐటియు సింగరేణి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి ఆరోపించారు. ఈ విషయంపై ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఆర్థిక సంవత్సరం 2024-25 ముగిసినప్పటికీ, యాజమాన్యం నెలలు గడిచిన తర్వాత మాత్రమే లాభాలను ప్రకటించడం జరిగింది. వాస్తవ లాభాలు రూ.6394 కోట్లు కాగా, అందులో రూ.4034 కోట్లు పక్కన పెట్టి, రూ.2360 కోట్లపై 34 శాతం, అంటే రూ.802.40 కోట్లను కార్మికులకు చెల్లించబడినట్టు ప్రకటించారని ఆయన చెప్పారు. తద్వారా, గతంలో కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5,000 చెల్లించగా, ఈసారి రూ.5,500 నిర్ణయించడంపై, అలాగే పర్మనెంట్ మరియు కాంట్రాక్ట్ కార్మికులకు నిరాశ మిగిలిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవ లాభాలను దాచిపెట్టి, కార్మిక సంఘాలను ఆందోళనలో పెట్టి, చివరికి రాష్ట్ర ప్రభుత్వం జోక్యంతో కార్మికులను మోసం చేయడానికి యాజమాన్యం కారణమని తుమ్మల రాజారెడ్డి పేర్కొన్నారు. లాభాల ప్రకటనతో కార్మికులు ఆశించిన అంశాలు, వీటిలో మారుపేరుల సమస్య పరిష్కారం, సొంతింటి పథకం అమలు, రాష్ట్ర ప్రభుత్వ బకాయి రూ.42,000 కోట్ల చెల్లింపు, అలవెన్స్‌లపై ఇన్కమ్ టాక్స్ తిరిగి చెల్లింపు, దసరా సెలవు అక్టోబర్ 3న అమలు వంటి అంశాలు పరిష్కారం పొందకపోవడం కారణంగా కార్మికులకు నిరాశ కలిగిందని ఆయన తెలిపారు. తుది అభిప్రాయం ప్రకారం, గెలిచిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు రాజకీయ జోక్యాన్ని తగ్గించడానికి మాత్రమే ప్రయత్నిస్తున్నారని, కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటమే పరిష్కార మార్గం అని ఆయన సూచించారు. గత సంవత్సరం మిగిలిన లాభాలు, ఈ సంవత్సరం మిగిలిన డబ్బులు ఎటు వెళ్తున్నాయో అజ్ఞాతం కావడంతో, సింగరేణి యాజమాన్యం సింగరేణి లాభాలపై శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా..ఉచిత వైద్య శిబిరం

వరంగల్,సెప్టెంబర్ 22: వరంగల్ నగరంలోని శంభునిపేట పోతన లైబ్రరీలోని పీపుల్స్ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్‌లో, యునైటెడ్ నేషన్స్ రిసోర్స్ సెంటర్ తెలంగాణ స్టేట్ చాప్టర్ మరియు అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో, ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి వరంగల్ సహకారంతో 10వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఉచిత మెగా ఆయుర్వేద వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి వరంగల్ నగర సూపరింటెండెంట్ డాక్టర్ జె. హరికిషన్. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అనంతలక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేద మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. అనసూర్య గారు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ "ఆయుర్వేదం అనేది కేవలం ఒక వైద్య పద్ధతి మాత్రమే కాకుండా, జీవన శైలి. మన రోజువారీ జీవితంలో ఆహారం, నిద్ర, ఆచారాలు, అలవాట్లు అన్ని సమతుల్యంగా ఉండేలా ఆయుర్వేదం మనకు మార్గదర్శకత్వం చేస్తుంది. రోగం వచ్చిన తర్వాత చికిత్స చేయడం కంటే, రోగం రాకుండా కాపాడటమే ఆయుర్వేదం ప్రధాన లక్ష్యం. మన శరీరం, మనసు, ఆత్మ సమతుల్యతలో ఉన్నప్పుడే మనిషి ఆరోగ్యవంతుడిగా ఉంటుంది. ఈ సూత్రాన్ని మనం అందరం ఆచరించాలి. ప్రస్తుతం రసాయనాలతో నిండిన ఆహారం, వేగవంతమైన జీవన శైలి కారణంగా అనేక రకాల వ్యాధులు వస్తున్నాయి.

# సాంస్కృతిక అభివృద్ధికి కృషి చేస్తున్న కళాకారులను ప్రోత్సహించడం హర్షనీయం





గోదావరిఖని(ఆకాంక్ష) : తెలంగాణ భాష, సాంస్కృతిక అభివృద్ధికి కృషి చేస్తున్న కళాకారులను ప్రోత్సహించడం హర్షనీయమని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి వేదికపై తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మరియు తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో జరిగిన అంతర్జాతీయ వేదికలపై తెలంగాణ భాష సదస్సు జాతీయ స్ఫూర్తి పురస్కారాలు కార్యక్రమంలో చందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ ఆశ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా చందర్ మాట్లాడుతూ, "తెలంగాణ భాష యావత్ ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు పొందిన భాష. ప్రపంచ దేశాల్లో మన తెలుగు వారికి ఉన్న గౌరవం ఏ దేశానికి లేనట్టే ఉంది. తెలుగు భాషను, తెలంగాణ యాసను ప్రతి ఒక్కరు గౌరవిస్తారని పేర్కొన్నారు. అలాగే, వివిధ రంగాల్లో ప్రావీణ్యం సాధించిన కళాకారులను వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు మధు ధర్మారెడ్డి చేరదీసి పురస్కారాలు ఇవ్వడం మహా ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో భాషాభివృద్ధి కోసం వసుంధర విజ్ఞాన వికాస మండలి కృషి సత్ఫలితాన్ని అందిస్తున్నదని అన్నారు. రానున్న రోజుల్లో మన తెలుగు కళాకారులను గుర్తించి ప్రోత్సహించడం గొప్ప కార్యక్రమం. మా బొగ్గు గండ్ల ప్రాంతం నుండి నేడు రాజధాని నడి ఒడ్డున అవార్డులు ప్రధానం చేయడం మాకు గర్వకారణం" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ భాషా, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభ గల వ్యక్తులను ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్తులో మరింత ఉత్సాహాన్ని కలిగించడానికి అవకాశాలు సృష్టించబడతాయని అన్నారు.

# జనగామ జిల్లా:లంబాడీల జోలికొస్తే ఖబడ్దార్




జనగామ టౌన్:సెప్టెంబర్: 22 (ఆకాంక్ష న్యూస్): రాజ్యాంగబద్ధంగా ఉన్నటువంటి రిజర్వేషన్ ఎస్టి జాబితా నుండి లంబాడీలను తీసేయాలని కుట్ర చేస్తున్న కొంతమంది గోండు, కోయ వాళ్లు రాజకీయంగా లబ్ది పొందాలని కాంగ్రెస్ పార్టీలో ఉన్న సోయం బాబురావు, తెల్లం వెంకట్రావులను సస్పెండ్ చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపు అందుకొని ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముందు ధర్నా నిరసన కార్యక్రమం సందర్భంగా జనగామ జిల్లా అధ్యక్షులు, %హా-జీూజ% జిల్లా కన్వీనర్ కొర్ర రాజేందర్ నాయక్ గారిని అక్రమంగా ముందస్తు హౌస్ అరెస్ట్ చేసి జనగామ జిల్లా పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ అరెస్టులతో మా ఉద్యమాలను, నిరసన కార్యక్రమాలను ఆపలేరు. గిరిజన లంబాడీలపై కుట్రలు ఇలాగే జరిగితే రాబోయే రోజుల్లో లంబాడి సంఘాల నాయకులు, పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు, లంబాడి బంజారా ప్రజలందరిని ఏకం చేసి ఏ ఎన్నికలు వచ్చినా ప్రభుత్వానికి తప్పకుండా తగిన బుద్ధి చెప్తామని హెచ్చరిస్తున్నాం. అరెస్ట్ అయిన వారిలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్మీర స్వామి నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు కనకరాజు నాయక్, టి జి వి ఎస్ సురేష్ నాయక్ తదితరులను అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది.

# హైదరాబాద్ ధర్నాకు బయలుదేరిన బంజారా ముఖ్య నాయకుల ముందస్తూ అరెస్ట్




జనగామ జిల్లా /పాలకుర్తి సెప్టెంబర్ ,22 (ఆకాంక్ష న్యూస్) : ఎస్సీ జాబితా నుండి బంజారాలను తొలగించాలని కుట్ర పడుతున్న బంజారా ద్రోహులను సస్పెండ్ చేయాలని పిలుపుమేరకు హైదరాబాద్ బయలుదేరి తరుణంలో పాలకుర్తి నియోజకవర్గం బంజారా నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉన్నా బంజారా జాతి మధ్య చిచ్చు పెట్టి రాజకీయ సంతృప్తి పొందాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి చెందిన %మీూా% తెలివిలేని తెల్లం వెంకట్రావు మరియు మాజీ %వీూ% సోయిలేని సోయం బాబురావు గారి పట్ల తమ పార్టీ వైఖరి ఏంటో బంజారా జాతి సమాజానికి తెలియచేయాలని కోరుతూ నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి హాజరుకాకుండా లంబాడ హక్కుల పోరాట సమితి జనగామ జిల్లా ఆర్గనైజింగ్ కమిటీ నాయకులు లకావత్ నాగరాజు గారిని ,లంబాడ హక్కుల పోరాట సమితి జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్ గారిని మరియు సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు అనిల్ చౌహాన్ గారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరిలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా అరెస్ట్ చేసి బంజారా జాతి హక్కులను కాలరాసి అన్న తమ్ముళ్ల కలిసి ఉండే మా జాతిని విచ్ఛిన్నం చేయాలని చూస్తే ఈ ఉద్యమాన్ని రాష్ట్రంలోని అన్ని బంజారా తండాలకు విస్తరింపచేసి ఎస్టీ జాబితా నుండి బంజారాలను విడగొట్టాలని చూస్తున్న వారి వెన్ను విరిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ముక్తకంఠంతో తెలియజేశారు.

# బతుకమ్మ ఆడుతూ...!! నేలరాలిన పువ్వు..??

**- ఎంచగూడెంలో పండుగ పూట విషాదం..**

**- బతుకమ్మ ఆడుతూ... ఓ మహిళ గుండెపోటుతో కుప్పకూలి.... చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందిన ఘటన**



మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం సెప్టెంబర్ 21(ఆకాంక్ష న్యూస్): కొత్తగూడ మండల లిజనంసాక్షి విలేఖరి శెట్టి పరశురాం భార్య శెట్టి మౌనిక(36) ఉదయం నుండి ఇద్దరు కూతుర్లు, కుమారునితో కలిసి ఎంతో ఆనందంతో తీరొక్క పూలను తెంపుకొచ్చి ఆ..పూలతో బతుకమ్మను పేర్చింది. సాయంకాలం సమయంలో స్థానిక దేవాలయానికి బతుకమ్మ పట్టుకుని వెళ్ళింది. ఎంగిలిపూల బతుకమ్మ సంబరాల్లో పాల్గొని మహిళలతో పాటలు పాడుతూ కోలాటాలు వేస్తూ... బతుకమ్మల చుట్టూ తిరుగుతూ సంతోషంగా ఉంది. పండుగ సందడిలో మహిళలంతా ఉత్సాహంగా ఆడి..పాడుతున్న క్రమంలో బతుకమ్మ ల చుట్టూ తిరుగుతూ కోలాటం ఆడుతున్న క్రమంలోనే మౌనిక ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. దీంతో... అంతసేపు ఆనందంగా ఉన్న మహిళలు హఠాత్ పరిణామంతో అయోమయానికి గురైనారు. వెంటనే తేరుకున్న స్థానికులు కొందరు మౌనిక పరిస్థితి విషమంగా ఉండడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ఆమె మృతి చెందింది. దీంతో పండగ పూట ఆ..కుటుంబంలో, గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బతుకమ్మ వేడుకకు ఆనందంగా వచ్చి.., బతుకమ్మ ఆడుతునే ప్రాణం విడిచిన మౌనికను తలుచుకుంటూ మహిళలు, గ్రామస్తులు కన్నీరు పెడుతున్నారు. ఉదయం నుంచి పండుగ హుషారులో ఆనందంగా ఉన్న అమ్మ.., తమను తయారు చేసుకొని, వెంటబెట్టుకొని బతుకమ్మను పట్టుకొని వచ్చిన అమ్మ.., ఒక్కసారిగా కుప్పకూలి మరణించడంతో ఆ..ముగ్గురు చిన్నారుల అమ్మా...లే...అమ్మా అంటూ చేస్తున్న రోదనలు ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టిస్తున్నాయి..

**మౌనిక మృతిపట్ల సంతాపం ప్రకటించిన టియుడబ్ల్యూజే (ఐజేయు)...**

కొత్తగూడ మండల జనంసాక్షి విలేకరి, టియుడబ్ల్యూజే(ఐజేయు) మండలనాయకులు పరుశురాం సతీమణి మౌనిక ఆకస్మిక మరణం పట్ల టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జిల్లాప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి ప్రగాడసంతాపాన్ని తెలిపారు. ఆనందంగా బతుకమ్మ ఆడుకుంటూ మౌనిక మరణించడం హృదయాన్ని కలిచివేసిందని, పరుశురాం కుటుంబానికి జరిగిన నష్టం పూడ్చలేనిదన్నారు.

# భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జాతీయ అవార్డుకు ఎంపికైన మంగళపల్లి శ్రీనివాస్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి (ఆకాంక్ష న్యూస్). సెప్టెంబర్ 22. మొగుళ్ళపల్లి మండలానికి చెందిన మంగళపల్లి శ్రీనివాస్ సుమారు గత 30 సంవత్సరాల నుండి అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ మండలంలోని ఎంతోమందికి ఏ కష్టం వచ్చినా ఎలాంటి అవమానం జరిగిన ముందుండి ఆ సమస్యను పరిష్కరించడంలో ప్రధానపాత్ర పోషించారని, ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని స్థాపించి సుమారు 30 సంవత్సరాలు గడిచిన సందర్భంగా, అందుకుగాను స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో వారు ఈయన సేవలను గుర్తించి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జాతీయ అవార్డుకు ఇతని పేరును ఎంపిక చేయడం జరిగింది అక్టోబర్ 31 తారీఖున సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ నాంపల్లి హైదరాబాద్ లో అంబేద్కర్ జాతియ అవార్డు బహుకరణ జరుగుతుందని స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో నిర్వాహకులు డాక్టర్ ఆకుల రమేష్ గారు తెలియజేశారు. అంబేద్కర్ జాతీయ అవార్డుకు ఎంపికైన మంగళపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను ప్రజలకు తెలియపరచడంలో ముందున్నానని ఈ అవార్డు ఇవ్వడం వల్ల ఇంకా నా బాధ్యత పెరిగిందన్నారు. ఈ అవార్డు కు సహకరించిన ఎమ్మార్పీఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

# దసరా పండుగకి ఊరికెళ్తున్నారా జర ఇల్లు భద్రం

**పాలకుర్తి ఇన్స్పెక్టర్ జానకిరామ్ రెడ్డి**




జనగామ జిల్లా /పాలకుర్తి సెప్టెంబర్, 22 (ఆకాంక్ష న్యూస్) : ఇండ్లల్లో చోరీలను నియంత్రణ చేసేందుకు పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని అలాగే చోరీల నియంత్రణకై ప్రజలు ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలే తప్ప,పక్కింటి వారికి తెలిసిన వారికి ఇచ్చి మోసపోవద్దు అని సిఐ జానకిరామ్ రెడ్డి గారు తెలిపారు. ప్రజలు తమ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది.
నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్ గా నియమించుకోవాలి. సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి. మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి. ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్/ ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కట్టెన్ వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి. ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పాలి .ఇంటి ముందు చెత్త చెదారం,న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది. మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండి. ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభమని సీఐ జానకిరామ్ రెడ్డి గారు తెలిపారు.

# జీఎస్టీ తగ్గింపు భారతీయులకు ఒక వరం మన మోదీ సర్కారుకు కృతజ్ఞతాభివందనం : ఎర్రబెల్లి ప్రదీప్ రావు





వరంగల్,సెప్టెంబర్ 22(ఆకాంక్ష న్యూస్): నేడు రాష్ట్ర పార్టీ సూచనల మేరకు నెక్స్ట్ జెన్ జివిస్టి అభియాన్ జిల్లా కన్వీనర్ రత్నం సతీష్ షా ఆధ్వర్యంలో ఎల్.బి నగర్ లోగల రాయన్ ప్యాలెస్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు గార్లు పాల్గొన్నారు. అనంతరం ప్రదీప్ రావు మోదీ ప్రభుత్వం పేదల, రైతుల, విద్యార్థుల, మధ్యతరగతి కుటుంబాల, అందరి జీవితాన్ని సులభతరం చేయడానికి లో 28% నుంచి 18%, 18% నుంచి 5%, 12% నుంచి 5%, 18% నుంచి 0% వరకు భారీ తగ్గింపులు చేసింది. ఇది నిజమైన పండుగ గిఫ్ట్. మహిళలు, గృహిణులు ఆనందంగా చెబుతున్నారు.. "ఇంటి ఖర్చులు తగ్గడం వల్ల పండుగలలో మరింత సంతోషం వచ్చింది. ఇది మాకు మోదీ గారి గిఫ్ట్ అని సంతోషిస్తున్నారు. వ్యవసాయ యంత్రాలపై పన్ను తగ్గడం వల్ల ఖర్చులు తగ్గి, ఆదాయం పెరగనుంది. ఎప్పటిలాగే మోదీ ప్రభుత్వం రైతు స్నేహపూర్వక ప్రభుత్వం అని మరోసారి నిరూపించుకుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దినసరి అవసరాల వస్తువులు, గృహ వినియోగ వస్తువులపై ధరలు తగ్గడం వల్ల జీవన వ్యయం గణనీయంగా తగ్గనుంది. పండుగల సమయంలో పేద కుటుంబాలకు ఇది నిజమైన బహుమతి. కాంగ్రెస్ పాలనలో పెరిగిన ధరలు, పెరిగిన పన్నుల భారం వల్ల ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు మోదీ గారి జీఎస్టీ సంస్కరణలు ఊరట కలిగిస్తున్నాయి. ఇది కేవలం ఆర్థిక ఉపశమనం మాత్రమే కాదు, పేదల అభ్యున్నతి పట్ల మోదీ ప్రభుత్వ నిబద్ధతకు నిలువుటద్దం లాంటిది. దసరా- బతుకమ్మ పండుగకు ముందే పేదలకు మోదీ గారి గిఫ్ట్. పండుగలో పేద కుటుంబాలు కూడా సంతోషంగా కొనుగోలు చేయగలిగేలా..నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తోంది. పేద కుటుంబాల రోజువారీ ఖర్చులు తగ్గించడమే లక్ష్యం.దేశవ్యాప్తంగా ప్రతి వర్గం ప్రజలు ఒకే మాట చెబుతున్నారు "పేదల కోసం, అభివృద్ధి కోసం మోదీ". ఈ నిర్ణయం మోదీ ప్రభుత్వ నిజాయితీ, పేదల పట్ల నిబద్ధతకు స్పష్టమైన నిదర్శనం. కానీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పెట్రోల్, డీజిల్‌పై భారీ పన్నులు కొనసాగిస్తూ ప్రజల జేబులపై భారాన్ని మోపుతోంది. కాబట్టి రాష్ట్ర సర్కారు వెంటనే పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలి, అప్పుడు రైతులు, మధ్యతరగతి, ట్రాన్స్‌పోర్ట్ వర్గాలందరికీ నిజమైన ఊరట లభిస్తుంది. గతంలో రాహుల్ గాంధీ జీఎస్టీని "గబ్బర్ సింగ్ ట్యాక్స్" అని విమర్శించారు. కానీ ఇప్పుడు మోదీ ప్రభుత్వం జీఎస్టీ ద్వారా పన్నులు తగ్గిస్తోంది. నిజంగా ప్రజలపై భారమేస్తోంది ఎవరు? కేంద్రం కాదు.. కాంగ్రెస్ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలే. తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు తగ్గించకపోవడం వల్లే ఇంధన ధరలు ఎక్కువగా ఉన్నాయి. ప్రజలకు తక్షణ ఉపశమనం కలిగించేలా వెంటనే నిర్ణయం తీసుకోవాలి. ఇంటి అవసరమైన నూనె, పేస్టు, సబ్బు, షాంపూ, బేబీ డైపర్స్.. ఇలా అన్నీ 18% నుంచి కేవలం 5%కి తగ్గించింది.రోజువారీ అవసరాలపై భారీ ఉపశమనం లభించనుంది. హెయిర్ ఆయిల్, షాంపూ, పేస్ట్, సబ్బు, షేవింగ్ క్రీమ్ వంటి వాటిపై 18% నుంచి కేవలం 5%కి తగ్గింది. వెన్న, పన్నీర్, రెడీమేడ్ నమ్‌కీన్స్, బిస్కెట్లు అన్నీ ఇప్పుడు తక్కువ ధరలకు అందుబాటులో.బేబీ ఫీడింగ్ బాటిల్స్, నాప్‌కిన్స్, డైపర్స్ ఇవన్నీ 12% నుంచి 5%కి తగ్గించబడింది పండగలో మిఠాయిలు, బట్టలు, వాహనాలు, ఎలక్ట్రానిక్స్ ఇవన్నీ ఇక మరింత చౌకగా. ఆరోగ్యరంగానికి భారీ ఊరట ..ఆరోగ్య రంగంలో పేదలకు పెద్ద ఊరట %-% థర్మామీటర్, ఆక్సిజన్, టెస్టులు, కళ్లద్దాలుఇలా ఇప్పుడు అన్నీ చాలా చౌక ధరలకే లభించనున్నాయి.ఆరోగ్యం పేదలకు భారంగా కాకుండా ఆశీర్వాదం అవుతుంది. హెల్త్ లైఫ్ ఇన్స్యూరెన్స్ పై 18% నుంచికి తగ్గింది. థర్మామీటర్, మెడికల్ గ్రేడ్ ఆక్సిజన్, డయాగ్నస్టిక్ కిట్స్‌ఇవన్నీ 18% నుంచి 5% తగ్గించారు. గ్లూకోమీటర్లు, టెస్ట్ స్ట్రిప్స్, కళ్ళజోడులుఅన్నీ 12% నుంచి 5%కి. రైతులకు ఎల్లప్పుడూ అండగా నిలిచేది మోదీ ప్రభుత్వమే. రైతు స్నేహి నిర్ణయాలు నిర్ణయం తీసుకోవడం, రైతుల ఆదాయం రెట్టింపు అయ్యేలా అనేక సంక్షేమ పథకాలు, చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇప్పుడు వ్యవసాయ యంత్రాలు, కోత, విత్తనాల పరికరాలుఇవన్నీ 12% నుంచి 5%కి తగించింది. రైతు ఖర్చులు తగ్గి ఉత్పత్తి పెరిగేలా మోదీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ట్రాక్టర్ టైర్లు, బయో-పెస్టిసైడ్స్, డ్రిప్ ఇరిగేషన్ ఇవన్నీ 18% నుంచి 5%కి తగ్గాయి. పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించే మోదీ ప్రభుత్వ సంకల్పం. విద్యార్థులకు గిఫ్ట్ - మ్యాప్స్, పుస్తకాలు, నోట్‌బుక్స్, పెన్సిల్స్, ఎరాజర్లు.. ఇటువంటివన్నింటిపై మినహాయింపు.మోదీ ప్రభుత్వం విద్య అందరికీ సులభంగా అందేలా అనేక రకాల చర్యలు తీసుకుంటోంది. విద్యార్థులపై భారమయ్యే పన్నులు తగ్గించి, విద్య ఖర్చులు తక్కువ చేయబడింది. మధ్యతరగతి కుటుంబాల కలల వాహనాలు ఇప్పుడు మరింత అందుబాటులో ఉండేలా.. సామాన్యుడి కలల వాహనాలు ఇక మరింత తక్కువ ధరకు లభించనున్నాయి. పెట్రోల్, డీజిల్ హైబ్రిడ్ కార్లపై 28% నుంచి 18%కి తగ్గింది. త్రిచక్ర వాహనాలు, బైకులు, సరుకు వాహనాలుఇవన్నీ 28% నుంచి 18%కి తగ్గించింది. ఎలక్ట్రానిక్స్ మరింత చౌకగా లభించనున్నాయి. ఏసీలు, టీవీలు, మానిటర్లు, ప్రొజెక్టర్లు, డిష్ వాషింగ్ మెషిన్లు 28% నుంచి 18%కి తగ్గించబడ్డాయి.ఇంటి సదుపాయాలు తక్కువ ధరలో అందేలా మోదీ ప్రభుత్వం మార్పులు చేసింది. ప్రాసెస్ రిఫార్మ్ కి పెద్ద వరం లాంటిది. ఆటోమేటిక్ రిజిస్ట్రేషన్ 3 రోజుల్లో. సులభమైన రీఫండ్ సిస్టమ్, జీరో రేటెడ్ సప్లైలు. చిన్న వ్యాపారాలు, కి భారీగా ప్రయోజనం జరగనుంది. మోదీ పాలనలో ఉపశమనం - అభివృద్ధి. కాంగ్రెస్ పాలనలో పన్నుల భారం - వెనుకబడిన తెలంగాణ. నీతి గల, నిజాయితీ గల మోదీ ప్రభుత్వంలో సామాన్య ప్రజలపై పన్నుల భారం తగ్గింది. కేంద్రమంతటా వినియోగదారులకు ఉపశమనం కలిగించేలా నిర్ణయాలు తీసుకున్నారు. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలు, రోడ్లు, రైల్వేలు, ఎయిర్‌పోర్టులు, డిజిటల్ సదుపాయాల్లో వేగంగా అభివృద్ధి జరిగింది. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి. కాంగ్రెస్ పాలనలో భారమైన పన్నులతో ప్రజలు అల్లాడిపోతున్నారు. అటు తెలంగాణలోనూ, ఇతర కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనూ ప్రజలపై ట్యాక్స్‌లు విపరీతంగా వేస్తున్నారు. విద్యుత్ చార్జీలు పెంపు, ఇంధన ధరలు పెంపు, మద్యం ధరలు పెంపు, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంపు, బస్సు చార్జీలు పెంపుఇలా అన్నీ సామాన్యుడి జీవితాన్ని మరింత కష్టతరం చేస్తున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పూర్తిగా ఆగిపోయింది. పెట్టుబడులు రావడం లేదు, పరిశ్రమలు కుదేలవుతున్నాయి, రైతులు ఉద్యోగులు నిరాశ చెందుతున్నారు.

**ముఖ్యమైన తగ్గింపులు**

సిమెంట్ 28% నుండి 18%

3 వీలర్ ? 28% నుండి 18%

బస్సులు (10 మందికంటే ఎక్కువ సీట్స్ ఉన్నవి) ? 28% నుండి 18%

అంబులెన్స్ వాహనాలు ? 28% నుండి 18%

లారీలు/ట్రక్కులు ? 28% నుండి 18%

ట్రాక్టర్లు (1800 ) ? 5%

మోటార్ సైకిళ్లు 350 28% నుండి 18%

సైకిళ్లు & పార్ట్స్ ? 12% నుండి 5%

అగ్రికల్చర్ మెషినరీ 12% నుండి 5%

పునరుత్పత్తి శక్తి పరికరాలు 12% నుండి 5%

ప్లాంట్ బేస్డ్ మిల్క్, సోయా మిల్క్ ? 18%/12% నుండి 5%

మెడికల్ డివైసెస్ ? 12% నుండి 5%

మెడిసిన్స్ ? అన్ని డ్రగ్స్/ఔషధాలు 5% (ఇప్పటివరకూ 12% ఉన్నవి కూడా తగ్గింపు)

టాయిలెట్ సబ్బు బార్ ? 12%/18% నుండి 5%

ఫేస్ పౌడర్, షాంపూ, షేవింగ్ క్రీమ్ ? 18% నుండి 5%

ఈ కార్యక్రమంలో నెక్స్ట్ జెన్ జీఎస్టీ అబియాన్ కో కన్వీనర్లు కూచన క్రాంతి కుమార్, వడ్డేపల్లి నరసింహులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గడల కుమార్, పట్టాపురం ఏకాంతం గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైరి మురళీకృష్ణ, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్, మండల అధ్యక్షులు అపురూప రజనీష్ బిజెపి నాయకులు, వనం రెడ్డి, పెద్ది నవీన్ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీటవేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం





జనగాం జిల్లా:- లింగాల గణపురం మండలం.సెప్టెంబర్ 22 (ఆకాంక్ష న్యూస్) : అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు. పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం. చిల్లర పనులు, చిలిపి చేష్టలతో నియోజకవర్గానికి చెడ్డ పేరు తెచ్చారు. పదవులు, పథకాలు అమ్ముకొని సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు. 21నెలలలో 1026కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చా. రానున్న 3ఏళ్లలో మరో 2వేల కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువస్తా. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి నేటి వరకు మంజూరు అయిన పనుల వివరాలను ప్రజల ముందు పెట్టానని అందులో ఏ ఒక్కటి తప్పని నిరూపించిన దానికి పూర్తి బాధ్యత వహిస్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు అన్నారు. లింగాల ఘనపూర్ మండలం నెల్లూట్ల లోని కే.బి.ఆర్ ఫంక్షన్ హల్ లో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లింగాల ఘనపూర్ మండలానికి సంబందించిన 67మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 67లక్షల 07వేల 774రూపాయల విలువగల చెక్కులను 32మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 11లక్షల 01వేయి రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ గడిచిన 15ఏళ్లలో నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసి చిల్లర పనులు, చిలిపి చేష్టలతో, అవినీతి, అక్రమాలతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి చెడ్డ పేరు తెచ్చారని ఆరోపించారు. పనులు, పదవులు, పథకాలు అమ్ముకొన్న వారు ఈరోజు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. నేను ప్రజల ముందు పెట్టిన అభివృద్ధి పనుల వివరాలలో ఏ పని మంజూరు కాలేదో నిరూపించాలని సవాల్ విసిరారు. ఎంత సేపు పనిలేని, పసలేని విమర్శలు చేసే వాళ్లకు ఎం చెప్పినా వెస్ట్ అని అన్నారు. నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికి అండగా ఉంటూ సహకారం అందించాలని కోరారు. 21నెలలోనే 1026కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చానని, ఆ అభివృద్ధి పనుల వివరాలను ప్రజల ముందు పెట్టానని అందులో ఏ ఒక్కటి తప్పని నిరూపించిన దానికి పూర్తి బాధ్యత నాదేనాని తెలిపారు. ఈ 1026కోట్ల అభివృద్ధి నిధులు కేవలం జనవరి 2024 నుండి ఇప్పటి వరకు మంజూరు అయినవి మాత్రమే నని తెలిపారు. ఇంకా కాంగ్రెస్ ప్రభుత్వం 3ఏళ్ళు ఉంటుందని, రానున్న 3ఏళ్లలో మరో 2వేల కోట్ల అభివృద్ధి నిధులు తీసుకు వస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి తొడ్పాటు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని అందుకు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, రేషన్ కార్డుల పంపిణి, ఇందిరమ్మ ఇల్లు ఇలా ఒక్కో పథకం ఒక్కో చరిత్రగా నిలుస్తున్నాయని వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అవినీతికి ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఆడపిల్లల తల్లిదండ్రులు పెళ్లి చేసిన వెంటనే దరఖాస్తు చేసుకుంటే 3నెలల్లో చెక్కు అందజేస్తున్నట్లు తెలిపారు. లింగాల ఘనపూర్ మండలంలో ఈరోజు ప్రతీ గ్రామానికి గోదావరి జలాలు పారుతున్నాయని తెలిపారు. శ్రీరామ నవమి లోపు జీడికల్ రోడ్డు పనులు చేయడంతో పాటు జీడికల్ చెరువును గోదావరి జలాలతో నింపుతానని అన్నారు. లింగాల ఘనపూర్ మండల రైతులకు రెండు పంటలకు సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. లింగాల ఘనపూరం మండలంలో గిరిజన శాఖ నుండి రెండు తాండలకు 4కోట్లతో బిటీ రోడ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. నియోజకవర్గంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు. 15కోట్లతో గ్రామ గ్రామాన సిసి రోడ్లు, డ్రైనేజిల నిర్మాణం జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడివో, ఇతర అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం



## మీ మూత్రం ఏ రంగులో ఉందో గమనించారా?..

## ఈ రంగుల్లో ఉంటే మాత్రం కచ్చితంగా రోగం ఉన్నట్లే!

మన శరీరంలో ఏదైనా సమస్య ఉంటే మూత్ర పరీక్ష ద్వారా తెలుసుకుంటాం కదా. అయితే పరీక్ష లేకుండానే మన మూత్రం రంగును బట్టి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకోవచ్చు. మూత్రం సాధారణంగా కాకుండా వేరే రంగులో ఉంటే కచ్చితంగా మనం ఎదో సమస్యలో ఉన్నామని అర్థం చేసుకోవాలి. మూత్రం ఏ రంగులో ఉంటే ఎలాంటి సమస్యలు వస్తాయనేది ఈ స్టోరీ ద్వారా తెలుసుకోండి.

ఎరుపు లేదా పింక్ కలర్

మూత్రం ఎరుపు లేదా గులాబీ రంగులో ఉంటే కిడ్నీ పాడైందని అర్థం. పింక్ యూరిన్ చూసిన వెంటనే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎందుకంటే మూత్రం సాధారణంగా అదే కలర్‌లో కనిపిస్తుంటుంది. ఏదైనా ఆహారం తిన్నా, లేదా మందులు వేసుకున్నా మూత్రం పింక్ కలర్‌లో మారుతుంటుంది. అందుకే మీ మూత్రం పింక్ కలర్‌లో కనిపించగానే మీరు కంగారు పడాల్సిన అవసరం లేదు. ఒకవేళ మీరు ఎలాంటి ఆహారం తీసుకోకపోయినా, మీ మూత్రం అదే రంగులో కనిపిస్తే మాత్రం వెంటనే వైద్యులను సంప్రదించండి.

మూత్రం గోధుమ రంగులో ఉంటే.. మీ మూత్రం గోధుమ రంగులో ఉంటే, మీరు డీహైడ్రేషన్‌లో ఉన్నారని లేదా మీకు కాలేయం, మూత్రపిండాలకు సంబంధించిన ఆరోగ్య సమస్య ఉందని అర్థం. కాబట్టి మూత్రం రంగు పసుపు రంగులో ఉన్నట్లయితే, మీ మూత్ర పిండాలు, కాలేయంపై శ్రద్ధ వహించాలి. మద్యం సేవించడం వంటివి చేయకూడదు. ప్రమాదం మరింతగా ముదిరినట్లు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.

పసుపు రంగులో ఉంటే.. మూత్రం పసుపు రంగులో ఉంటే కామెర్లు ఉందని అర్థం. కాకపోతే శరీరంలో నీటి శాతం తక్కువగా ఉన్నా కూడా మూత్రం పసుపు రంగులో వస్తుంటుంది. ఒకవేళ మీరు పుష్టిగా నీరు తాగుతున్నా మూత్రం పసుపు రంగులో కనిపిస్తే మాత్రం కచ్చితంగా కామెర్లకు సంబంధించిన జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, వైద్యులను సంప్రదించి దానికి తగిన చికిత్స చేయించుకోవాలి. అలాగే మీ మూత్రం నారింజ లేదా ఆకుపచ్చ లేదా పసుపు రంగులో ఉంటే, కాలేయ ఆరోగ్య పరీక్ష చేయించుకోవడం మంచిది.

మూత్రం చాలా నురుగుగా ఉంటే

మూత్రంలో ప్రొటీన్ ఎక్కువగా వెళితే, మూత్రం నురుగుగా ఉంటుంది. మీరు మూత్ర విసర్జనకు వెళ్ళిన ప్రతిసారీ మీ మూత్రం నురుగుగా ఉంటే, మీకు కిడ్నీ లేదా మూత్రాశయ సమస్య ఉందని అర్థం. కాబట్టి మీరు దీన్ని కనుగొంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి. మూత్రం నలుపు రంగులో ఉంటే.. మీరు విసర్జించే మూత్రం నలుపు రంగులో ఉంటే.. మీ శరీరంలో రసాయనం ఉందని అర్థం. మీరు దీన్ని కనుగొంటే, ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. రంగు లేకపోతే? మూత్రంలో రంగు లేకపోతే మనం ఆరోగ్యంగా ఉన్నామని కాదు. మూత్రం ఏ రంగులో లేకపోతే మీకు మధుమేహం ఉందని అర్థం. మూత్రం రంగు తేలికగా ఉన్నా, తరచుగా మూత్ర విసర్జనకు వెళ్తున్నా మీకు మధుమేహం ఉందని అర్థం చేసుకోవాలి.

## అన్నంతో టమాటో పులావ్.



**టమాటో పులావ్ తయారీకి కావాల్సిన పదార్థాలు** -టమాటో -లవంగాలు -యాలకలు -షాజీరా -ఉల్లిపాయ -ఆయిల్ -నెయ్యి -ఉప్పు -కారం -గరం మసాలా -ధనియాల పొడి -బాస్మతి రైస్ లేదా మిగిలిపోయిన అన్నం

టమాటో పులావ్ తయారీ విధానం -ముందుగా స్టవ్ మీద పాన్ పెట్టి 2 టేబుల్ స్పూన్ల నెయ్యి, 2 టేబుల్ స్పూన్ల ఆయిల్ పోసి వేడి చేయండి. -ఆయిల్ కొంచెం వేడెక్కిన తర్వాత అందులో ఒక ఇంచు దాల్చిన చెక్క, 2 లవంగాలు, 2 యాలకలు, అర టీస్పూన్ షాజీరా, ఒక ఉల్లిపాయ చీలికలు వేసి బంగారు గోధుమ రంగె వచ్చే వరకు వేపుకోండి. -తర్వాత అందులో 1 టీస్పూన్ అల్లంవెల్లుల్లి పేస్ట్ వేసి కలిపిన తర్వాత రెండు పెద్ద టమాటోల గుజ్జు వేయాలి. ఇందుకోసం టమాటోలను మిక్సీలో వేసి మెత్తని గుజ్జులా చేసుకోండి. దానిని పాన్ లో వేయాలి. -తర్వాత అందులో అర చెంచా ధనియాల పొడి, అర చెంచా గరం మసాలా,1 టీస్పూన్ కారం,రుచికి తగినంత ఉప్పు వేసి మొత్తం కలిసేలా కలిపి పచ్చి వాసన పోయి ఆయిల్ పైకి తేలేంతవరకు వేయించుకోండి. తర్వాత అందులో 3 టమాటోల ముక్కలు వేసి పచ్చి వాసన పోయేంతవరకు మగ్గించుకోండి. -తర్వాత కొద్దిసేపు నానబెట్టి వండిన బాస్మతి బియ్యం 1 కప్పు ఇందులో వేసి బాగా కలుపుకోండి. ఇంట్లో మిగిలిపోయిన అన్నం కూడా వేసుకోవచ్చు. రైస్ వేసి కలిపిన తర్వాత దాని మీద కొంచెం కొత్తిమీర చల్లుకొని స్టవ్ ఆఫ్ చేస్తే టేస్టీ టమాటో పులావ్ రెడీ.

తెలుగు వంటలు

## హైదరాబాదీ వెజ్ దమ్ బిర్యానీ..



**బిర్యానీ అంటే హైదరాబాద్..హైదరాబాద్ అంటే బిర్యానీ పేరు గుర్తుకువస్తది. ప్రపంచంలో ఏ మూలకు వెళ్లి బిర్యానీ తిన్నా హైదరాబాద్ బిర్యానీ టేస్ట్ రాదు. అందుకే ఈ భూమ్మీద బిర్యానీ అత్యంత టేస్టీగా ఉండేది ఎక్కడ అంటే హైదరాబాద్ అని చెప్పేస్తారు ఏ దేశంలో అయినా. అంత ఫేమస్ మన బిర్యానీ. అయితే హైదరాబాద్ దమ్ బిర్యానీ రెస్టారెంట్లలో వచ్చే టేస్ట్ మాదిరి ఇంట్లో కూడా రెడీ చేసుకోవచ్చు. హైదరాబాద్ స్పెషల్ వెజ్ దమ్ బిర్యానీ తయారీకి కావాల్సిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.**

హైదరాబాద్ స్పెషల్ వెజ్ దమ్ బిర్యానీ తయారీకి కావాల్సినవి -బాస్మతి బియ్యం -క్యారెట్ -బీన్స్ -బంగాళదుంప -పచ్చిమిర్చి -నెయ్యి -పచ్చి బఠానీ -ఫ్రైడ్ ఆనియన్ -పచ్చిమిర్చి చీలికలు.

-దాల్చిన చెక్క -యాలకలు -షాజీరా -బిర్యానీ ఆకు -లవంగాలు -అల్లం వెల్లుల్లి పేస్ట్ -కొత్తిమీర -పుదీనా -కారం -పసుపు -ఉప్పు -ధనియాల పొడి -వేయించిన జీలకర్ర పొడి -గరం మసాలా -నిమ్మకార రసం -పెరుగు -పచ్చి బఠానీ -కుంకుమ పువ్వు -వేడిపాలు -అనాస పువ్వు

హైదరాబాద్ స్పెషల్ వెజ్ దమ్ బిర్యానీ తయారీ విధానం -ముందుగా ఒకటిన్నర కప్పు అంటే 325 గ్రాముల బాస్మతి బియ్యంని గంట పాటు నానబెట్టుకోండి. -తర్వాత స్టవ్ ఆన్ చేసి బాండీ పెట్టి అందులో నీళ్లు పోసి బాగా మరిగించాలి. -మరుగుతున్న నీళ్లల్లో చెక్కు తీసిన 1 బంగాళదుంప ముక్కలు,6 ఫ్రెంచ్ బీన్స్, 1 క్యారెట్ ముక్కలు, క్యాలీఫ్లవర్ ముక్కలు కొన్ని, చిటికెడు పసుపు,కొంచెం ఉప్పు వేసి ఉడికించండి. -70 శాతం వరకు ఉడికిన తర్వాత అంటే 5 నిమిషాల్లో పూర్తిగా ఉడుకుతాయి అనుకున్నప్పుడు వీటన్నింటిని బాండీలోనుంచి ఓ బౌల్ లోకి తీసుకొని వాటిమీద కొన్ని చన్నీళ్లు పోసి పక్కనపెట్టుకోండి. -ఇప్పుడు అడుగు మందంగా ఉండే గిన్నెలో ఈ ఉడికించినవన్నీ వేసేయండి. ఇందులోనే అరగంట పాటు వేడి నీటిలో నానబెట్టిన పిడికెడు పచ్చి బఠానీ, పావు కప్పు ఫ్రైడ్ ఆనియన్,2 పచ్చిమిర్చి చీలికలు, 1 ఇంచు దాల్చిన చెక్క,5 యాలకలు, 1 టీస్పూన్ షాజీరా,1 బిర్యానీ ఆకు,4 లవంగాలు, 1 టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్, 2 టేబుల్ స్పూన్ల కొత్తిమీర, 2 టేబుల్ స్పూన్ల పుదీనా,1 టేబుల్ స్పూన్ కారం, పావు చెంచా పసుపు,తగినంత ఉప్పు,1 టీస్పూన్ ధనియాల పొడి, 1 టీస్పూన్ వేయించిన జీలకర్ర పొడి, అర టీస్పూన్ గరం మసాలా,నిమ్మకార రసం కొంచెం వేసి అన్నీ కలిసేటట్లు బాగా కలపండి. -తర్వాత అందులోనే అరకప్పు మీగడతో ఉన్న పెరుగు వేసి కలిపి 2 టేబుల్ స్పూన్ల నెయ్యి, 2 టేబుల్ స్పూన్ల ఆయిల్ వేసి కలిపి గిన్నెను పక్కన పెట్టుకోండి. -ఇప్పుడు మరో పెద్ద గిన్నెను స్టవ్ మీద పెట్టి అందులో 2 లీటర్ల నీళ్లు పోసి అవి కొంచెం వేడయ్యాక అందులో 6 లవంగాలు, 6 దంచిన యాలకలు, 1 నల్ల యాలక, 1 టీస్పూన్ షాజీరా,1 బిర్యానీ ఆకు,1 అనాస పువ్వు,2 టేబుల్ స్పూన్ల అల్లంవెల్లుల్లి పేస్ట్,ఇందులో ఉండే ఉప్పే రైస్ కి పడుతుంది కాబట్టి సరిపడా ఉప్పు వేసి నీరుని తెర్లకాగనివ్వండి.


నీళ్లు తెర్లకాగుతున్నప్పుడు అందులో గంటపాటు నానబెట్టిన బాస్మతి బియ్యం వేసి ఇందులోనే 1 పచ్చిమిర్చి చీలిక, అర చెక్క నిమ్మరసం పిండుకోండి. -70 శాతం వరకు అంటే పట్టుకుంటే సగంపైన ఉడికి ఇంకా కొంచెం పలుకు ఉండేట్లు ఉన్నప్పుడు రైస్ ని కొద్ది తీసి మసాలలన్నీ కలిపి ఉంచిన వెజిటేబుల్స్ మీద రెండు లేయర్స్ గా వేసుకోండి. తర్వాత 80 శాతం వరకు ఉడికిన రైస్ ని మరో లేయర్ గా, 90 శాతం ఉడికిన రైస్ ని మరో లేయర్ గా వేజిటేబుల్స్ మీద వేసుకోవాలి. -ఇప్పుడు బిర్యానీ గిన్నె స్టవ్ మీద పెట్టి అందులో అంచుల వెంట రైస్ ఉడికించుకున్న నీళ్లు కొద్దిగా, 2 టేబుల్ స్పూన్ల నెయ్యి,వేడి పాలల్లో చిటికెడు నానబెట్టిన కుంకుమ పువ్వు,పవు చెంచా గరం మసాలా,2 టేబుల్ స్పూన్ వేయించిన ఆనియన్,1 టీస్పూన్ కొత్తిమీర చల్లి మూతపెట్టేసి 15 నిమిషాలు లో ఫ్లేమ్ మీద ఉడికించుకోండి. తర్వాత స్టవ్ ఆపేసి మరో 15 నిమిషాలు వదిలేసేయండి. -ఇంతే హైదరాబాదీ స్పెషల్ వెజ్ దమ్ బిర్యానీ రెడీ.




## చికెన్ టిక్కా ఇంట్లోనే..

**చికెన్ టిక్కా తయారీకి కావాల్సిన పదార్థాలు :** బోన్‌లెస్ చికెన్ పెరుగు కారం ఉప్పు పసుపు అల్లం వెల్లుల్లి పేస్ట్ గరం మసాలా నిమ్మరసం ధనియాల పొడి కసూరి మేథీ బిర్యానీ మసాలా మిరియాల పొడి శనగ పిండి నూనె చికెన్ టిక్కా తయారీ విధానం ఈ చికెన్ టిక్కాను ఇంట్లోనే సులభంగా తయారు చేసుకోవచ్చు. మ్యారినేట్ సరిగ్గా చేసుకుంటే ఇంట్లో చేసుకునే చికెన్ టిక్కా హొటల్‌లో వాటికంటే మరింత రుచికరంగా ఉంటుంది. అలా చేసుకోవడానికి ముందుగా.. చికెన్‌ను శుభ్రంగా కడుక్కొని ఒక గిన్నెలోకి తీసుకోవాలి. అందులో ఇప్పుడు పెరుగు, కారం, ఉప్పు, పసుపు, అల్లం వెల్లుల్లి పేస్ట్, గరం మసాలా, నిమ్మరసం, ధనియాల పొడి, కసూరి మేథీ, శనగ పిండి, మిరియాల పొడి, బిర్యానీ మసాలా వేసుకోవాలి. ఇప్పుడు మనం వేసుకున్న మసాలాలు అన్నీ ఆ చికెన్‌కు పట్టుకునే విధంగా బాగా కలుపుకోవాలి. ఆ మసాలాలు మొత్తం చికెన్‌కు పట్టుకోవడానికి ఒక గంట పాటు మ్యారినేట్ చేసుకున్న చికెన్‌ను పక్కన పెట్టుకోవాలి. సాధారణంగా ఈ చికెన్ టిక్కాను కట్టెల పొయ్యి మీద చేసుకుంటేనే రుచి అద్భుతంగా ఉంటుంది. వీలైతే కట్టెల పొయ్యి మీదే చేసుకోవడానికి ప్రయత్నించండి. లేని యెడల గ్యాస్‌పైన కూడా చేసుకోవచ్చు. అలా ఒక గంట పాటు మ్యారినేట్ అయిన చికెన్‌ను తీసుకొని ఇనుప చువ్వల్లో గుచ్చుకోవాలి.

# సినిమా న్యూస్



## జాన్వి అతనికి ఓకే చెబుతుందా..?



బాలీవుడ్ భామ జాన్వి కపూర్ తెలుగులో పాగా వేయాలని ప్రయత్నిస్తున్నా కూడా అది కుదిరే పనిలా కనిపించట్లేదు. ఎన్ టీ ఆర్ కు జతగా దేవర లో తంగం పాత్రలో నటించింది జాన్వి. ఆ సినిమాలో అసలు ఆమె గ్లామర్ షోకి తప్ప ఎందుకు ఉపయోగ పడలేదు. ఆ మాత్రం రోల్ కి జాన్వి కపూర్ ఎందుకనే విమర్శలు వచ్చాయి. జాన్వి కూడా ఎన్ టీ ఆర్ తో సినిమా అనే తప్ప సినిమాలో తన రోల్ ఎలాంటిది అన్న ఆలోచన లేకుండా చేసింది. దేవర రిజల్ట్ జాన్వి కపూర్ కి షాక్ ఇచ్చినట్టే అయ్యింది. ఐనా సరే నెక్స్ట్ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తో పెద్ది సినిమాలో నటిస్తుంది అమ్మడు. చరణ్ బుచ్చి బాబు కాంబినేషన్ సినిమాలో జాన్వి కపూర్ ఛాన్స్ పట్టేసింది. ఐతే పెద్ది ఫస్ట్ షాట్ తోనే సినిమా రేంజ్ ఏంటో చూపించారు. ఉప్పెన తర్వాత మరో గ్రిప్పింగ్ స్టోరీతో పెద్ది చేస్తున్నాడు బుచ్చి బాబు. ఐతే ఈ సినిమాలో అయినా జాన్వి తన రోల్ తో మెప్పిస్తుందా అన్న డిస్కషన్ నడుస్తుంది. ఇక జాన్వి కపూర్ నెక్స్ట్ తెలుగులో చేసే సినిమాపై కూడా చర్చలు జరుగుతున్నాయి. ఐతే రీసెంట్ గా ఒక సూపర్ సక్సెస్ ఫుల్ హీరో సినిమాలో జన్వి కి ఛాన్స్ వచ్చిందని ఆమె ఆ ప్రాజెక్ట్ హోల్డ్ లో పెట్టిందని అన్నారు. టాలీవుడ్ లో వరుస హిట్లతో దూసుకెళ్తున్నడు నాని. అతను ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్ లో ది ప్యారడైజ్ సినిమా చేస్తున్నాడు. ఆ సినిమా తర్వాత సుజిత్ డైరెక్షన్ లో సినిమా ఉంటుందని తెలుస్తుంది. సుజిత్ తో నాని చేసే సినిమా ఒక రొమాంటిక్ యాక్షన్ ఎంటర్టైనర్ అట. ఈ సినిమాలో నానికి జతగా జాన్వి కపూర్ ని తీసుకోవాలనే టాక్స్ నడుస్తున్నాయి. ఐతే పెద్ది తర్వాత జాన్వి నానితో సినిమాకు ఓకే అంటుందా లేదా అన్న క్లారిటీ రాలేదు. నానితో సినిమా అంటే కచ్చితంగా హీరోయిన్స్ కి మంచి స్కోప్ దొరుకుతుంది. ఐతే ఈ సినిమా విషయంలో జాన్వి కాలిక్యులేషన్స్ ఎలా ఉన్నాయో తెలియదు.

## కరెక్ట్ గా చెప్పాలంటే ఆడ శివంగి: పవన్ కల్యాణ్




ఎదుటివారిని గౌరవిస్తూ మాట్లాడటం సంస్కారానికి సంబంధించిన మ్యాటర్. రెస్పెక్ట్ మ్యాటర్స్ లో మెగా హీరోలు వారి వినమ్రత, గౌరవాన్ని ఎప్పుడూ తగ్గనివ్వరు. ఇప్పుడు ఓజీ కాన్సెర్ట్ (ప్రీరిలీజ్ వేడుక)లో పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ తనతో కలిసి నటించిన ఒక నటీమణిని వేదికపైకి పిలిచిన తీరు, గౌరవించిన విధానం అందరి దృష్టిని ఆకర్షించింది. తన స్పీచ్ ఆద్యంతం దర్శకుడు సుజీత్, థమన్ సహా ఇతర సాంకేతిక నిపుణులు సీనియర్ నటులను గుర్తు చేసుకుంటూ మాట్లాడిన పవన్ కల్యాణ్ ఓవర్‌లుక్ లో సీనియర్ నటి శ్రీయా రెడ్డి గురించి స్పీచ్ లో ప్రస్తావించడం మర్చిపోయారు. దానికి సారీ చెబుతూ పవన్ కల్యాణ్.. శ్రీయారెడ్డిని వేదికపైకి ఎంతో గౌరవంగా అభిమానంగా ఆహ్వానించారు. శ్రీయ రెడ్డి గారు ప్లీజ్ ఇటు రండి.. చెప్పడం మర్చిపోయాను.. ఒక బ్రిలియంట్ పెర్ఫామర్ శ్రేయా రెడ్డి గారు. వాటే పవర్ ఫుల్ పెర్ఫామర్.. కరెక్ట్ గా చెప్పాలంటే ఒక ఆడ శివంగి.. ఆమె ఫిట్నెస్ లెవల్స్ చూస్తే మతిపోద్ది.. ఎవరైనా గొడవ పెట్టుకోవాలన్నా ఒకటికి పదిసార్లు ఆలోచించాలి అని పవన్ అన్నారు. ఒక పవర్ ఫుల్ పాత్రలో నటించాలనుందని శ్రేయా రెడ్డిగారు అడిగారు.. నేను మీకు మాటిస్తున్నాను.. భవిష్యత్ లో మనం మరో సినిమాలో కలిసి పని చేస్తున్నాము అని ప్రామిస్ చేసారు. ఒక డిప్యూటీ సీఎం హోదాలో ఈ వేదికకు రాలేదని ప్రకటించిన పవన్ కల్యాణ్ ఒక సాధారణ నటుడిగానే వేదికపై ఉల్లాసంగా మాట్లాడారు. మహిళలకు ఆయన ఇచ్చే రెస్పెక్ట్ మ్యాటర్ ఈ వేదికపై హైలైట్ అయింది. ఓవైపు పవన్ వేదికపై మాట్లాడుతుంటే, మరోవైపు వర్షంలో తడుస్తూ అభిమానులు ఓజీ ఓజీ అంటూ నినాదాలతో చాలా గడబిడ చేసారు. ఓజీలో శ్రేయారెడ్డి ఒక పవర్ ఫుల్ పాత్రలో నటించారు. తనకు ఎప్పటి నుంచో ఇలాంటి ఒక పాత్రలో నటించాలనుందని శ్రేయారెడ్డి పలుమార్లు అన్నారు. ఓజీలో తన పాత్ర విషయంలో సంతృప్తిని వ్యక్తం చేసారు. నిజానికి శ్రేయారెడ్డి పవర్ ఫుల్ పెర్ఫామర్ గా ఇప్పటికే నిరూపించారు. తన మరిది విశాల్ (విక్రమ్ కృష్ణ సోదరుడు) సినిమాలో విలన్ గా నెగెటివ్ పాత్రలో నటించి మెప్పించారు. ఇప్పుడు ఓజీలో శ్రేయారెడ్డి నటన ఎలా ఉంటుందో చూడాలనే ఉత్కంఠ అభిమానులకు ఉంది. ముఖ్యంగా పవర్ స్టార్ ఇంతగా పొగిడేశాక, మెగా ఫ్యాన్స్ ఎగ్జయిటింగ్ గా వేచి చూడకుండా ఉండలేరు కదా! సెప్టెంబర్ 25 డే రోజున అన్ని విషయాలు తేల్తాయి.

## అక్కడ రీ లాంచ్ కోసం ట్రై చేస్తోందా?



దక్షిణాది చిత్ర పరిశ్రమలో అందాల త్రిష అగ్ర తారగా కొనసాగింది. తెలుగు, తమిళ భాషల్లో తిరుగులేని నాయికగా ఎదిగింది. దాదాపు ఆ రెండు భాషల్లో స్టార్ హీరోలందరి సరసన నటించింది. కొన్ని మలయాళ, కన్నడ చిత్రాల్లోనే మెరిసింది. కానీ బాలీవుడ్ లో మాత్రం అమ్మడు ఫెయిలైంది. అక్కడ ఒక్క సినిమాతోనే కెరీర్ ని ముగించాల్సి వచ్చింది. సరిగ్గా 15 ఏళ్ల క్రితం కట్టామిట్టా- చిత్రంతో బాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చింది. అదే తొలి సినిమా..చివరి సినిమాగా చెప్పుకోవాలి. ఆ తర్వాత మళ్లీ మరో హిందీ సినిమాలో నటించలేదు. తాను కూడా అక్కడ పరిశ్రమను ఆ సమయంలో పెద్దగా సీరియస్ గా తీసుకోలేదు.తెలుగు, తమిళ భాషల్లో బిజీగా ఉండటంతో బాలీవుడ్ ని లైట్ తీసుకుంది. అలా హిందీ పరిశ్రమలో తన ముద్ర వేయలేకపోయింది. కానీ అక్కడా రాణించాలనే కోరిక మాత్రం ఇప్పటికీ పదిలంగానే ఉంది. ఈ నేపథ్యంలోనే అమ్మడు మరోసారి బాలీవుడ్ లో రీ-లాంచ్ ప్రయత్నాల్లో ఉన్నట్లు కోలీవుడ్ మీడియాలో ప్రచారం మొదలైంది. కొన్ని రోజులుగా చెన్నై టూ ముంబై ఫ్లైట్ జర్నీలు చేస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. ఓ ప్రముఖ మీడియా సంస్థతో రెగ్యుల ర్ గా టచ్ లో ఉంటుందిట. అలాగే పాత పరిచయాలు, స్నేహితులకు టచ్ లోకి వెళ్లినట్లు వార్తలొస్తున్నాయి.ప్రస్తుతం త్రిష చేతిలో ఉన్నది రెండు సినిమాలే. చిరంజీవి హీరోగా నటిస్తోన్న విశ్వంభరలో నటిస్తోంది. కోలీవుడ్ లో కరుప్పులో నటిస్తోంది. ఇవి తప్ప కొత్త సినిమాలు వేటికి కమిట్ అవ్వలేదు. అయితే ఈ రెండు భాషల్లోనూ అవకాశాలు వస్తున్నా? మంచి పారితోషికం ఆఫర్ చేస్తున్నా త్రిష మాత్రం కమిట్ అవ్వడం లేదు. సెలక్టివ్ గా వెళ్తోం ది. కథ, పాత్రలు నచ్చితే తప్ప సైన్ చేయడం లేదు. మీడియం రేంజ్, టైర్ 2 హీరోలతో మంచి అవకాశాలు వచ్చినా అంగీకరించడం లేదు. కేవలం స్టార్ హీరోలతో ఛాన్సులొస్తేనే పరిశీలిస్తుంది.ఇదే ఏడాది ఇప్పటికే మూడు రిలీజ్ లతో ప్రేక్షకుల మధ్యలోకి వచ్చింది. విదాముయార్చి గుడ్ బ్యాడ్ అగ్లీలో అజిత్ కు జోడీగా నటించిన సంగతి తెలిసిందే. రీసెంట్ రిలీజ్ తగ్ లైఫ్ లో కమల్ హాసన్ కి జోడీగా నటించింది. కానీ ఈ సినిమాలేవి బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాలు సాధించలేదు. దీంతో సక్సెస్ కూడా అనివార్యమైన సమయం ఇది. అందుకు రెడీగా ఉన్న చిత్రం విశ్వంభర మాత్రమే. ఇప్పటికే రిలీజ్ అవ్వాల్సిన సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జాప్యం కారణంగా ఆలస్యమవుతోంది. ఈ సినిమా హిట్ తోనైనా బౌన్స్ బ్యాక్ అవుతుందేమో చూడాలి.

## 17 ఏళ్లకే సొంత అన్నతో వివాహం.. కట్ చేస్తే!



చేసుకుందే బాల్య వివాహం.. అందులోనూ సొంత అన్నతో ఏడడుగులు వేసింది అని తెలియడంతో ప్రతి ఒక్కరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు..వివాహం చేసుకోవడానికి ఇంకో వ్యక్తి దొరకలేదా అంటూ ఆమెపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఇకపోతే ఆమె ఎవరో కాదు.. స్టార్ హీరోయిన్ అని తెలిసి ఆమెపై పూర్తిస్థాయిలో ట్రోల్స్ చేస్తూ ఉ ౦డడం గమనార్హం. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం. ఆమె ఎవరో కాదు పాకిస్తాన్ నటి జవేరియా అబ్బాసీ.. ఆమె వ్యక్తిగత జీవితం ఎప్పుడూ చర్చనీయాంశమే. తన పర్సనల్ లైఫ్ లో తీసుకున్న కొన్ని నిర్ణయాలే ఇందుకు ప్రధాన కారణం అని చెప్పవచ్చు. 1997లో ఆమెకు కేవలం 17 సంవత్సరాల వయసులో ఉన్నప్పుడే తన సవతి సోదరుడు షమూన్ ను వివాహం చేసుకొని వార్తల్లో నిలిచింది. ఈ వివాహంపై ఎన్నో విమర్శలు కూడా వచ్చాయి. కొంతమంది మాత్రం వీరు బయోలాజికల్ సోదర సోదరీమణులు కానందు వల్ల ఈ బంధాన్ని సమర్థించారు. అయితే ఈ వివాహంపై ఒక ఇంటర్వ్యూలో జవేరియా మాట్లాడుతూ.. "సొంత తల్లి అత్తగా మారి నాపై కఠినంగా వ్యవహరించింది. కానీ సమాజం కోసం ఒక మంచి కోడలిగా ఉ ౦డాలని నిర్ణయించుకున్నాను. కానీ సమాజం మమ్మల్ని చూస్తున్న తీరు, మాపై చేస్తున్న విమర్శలు తట్టుకోలేక డిప్రెషన్ లోకి వెళ్లిపోయి ఆఖరికి షమూన్ తో విడాకులు తీసుకున్నాను. అప్పటికే మాకు అంజెలా అనే కుమార్తె కూడా జన్మించింది. ఆమెను నేను సింగిల్ మదర్ గానే పెంచుతూ.. నా సంపాదనతోనే అన్ని చూసుకుంటున్నాను" అంటూ తెలిపింది. మొత్తానికైతే జవేరియా చేసిన కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఇకపోతే ఇప్పుడు ఆమె మళ్ళీ వార్తల్లో నిలవడానికి కారణం 51 సంవత్సరాల వయసులో ఆమె మళ్ళీ పెళ్లి చేసుకోవడమే ఇందుకు ప్రధాన కారణం అని తెలుస్తోంది. అసలు విషయంలోకి వెళ్తే 2024లో వ్యాపారవేత్త అడీల్ హైదర్ ను రెండో వివాహం చేసుకుంది. ఈ నిర్ణయం తీసుకోవడానికి కారణం తన కుమార్తె అంజెలా ప్రోత్సాహమే అని ఆమె తెలిపింది. ఇకపోతే రెండో పెళ్లి విషయంలో కూడా ఎన్నో విమర్శలు ఎదుర్కొన్న ఈమె.. అభిమానుల నుంచి అత్తవారింటి నుంచి ఆప్యాయత, మద్దతు లభించడంతో ఇప్పుడు సంతోషంగా ఉన్నాను అంటూ తెలిపింది.. ఏది ఏమైనా ఇన్ని సంవత్సరాలు ఒంటరిగా పోరాడి.. ఇప్పుడు ఒక మహిళగా తనను తాను ప్రూవ్ చేసుకొని అటు తల్లిగా.. ఇటు భార్యగా, కోడలిగా కూడా తన జీవితాన్ని ఫుల్ ఫిల్ చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. ఏది ఏమైనా బాల్యంలోనే తన సోదరుని వివాహం చేసుకోవడం.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com